కర్నూలు । నంద్యాల
వార్త
2 మే, 2023 మంగళవారం పేజీలు 4

## తన భర్త చనిపోయారని కొడుకు దౌర్జన్యంగా తనపేరుమీద పట్టా చేపించుకున్నాడు

**- అక్కడికక్కడే స్పందన సమస్యలను పరిష్కరించిన జిల్లా కలెక్టరు**



**నంద్యాల, మే 1, ప్రభాతవార్త:** స్పందన ద్వారా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలు ప్రజలు సంతృప్తిస్థాయిలో పరిష్కరించేందుకు వినూత్న తరహాలో స్పందన కార్యక్రమాన్నినిర్వహించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించి నూతన ఒరవడికి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ శ్రీకారం చుట్టారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంనిర్వహించారు. జేసి టి నిశాంతి, ఇంచార్జ్ డిఆర్వో కామేశ్వర్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. మిడుతూరు మండలం సుంకేల గ్రామ నివాసి సంజమ్మ తన భర్త వెంకటన్నకు అసైన్‌మెంటు భూమి సర్వేనం.132/2లో 5 ఎకరాల భూమి ఉండేదని నా భర్త చనిపోయాక పెద్ద కుమారుడు దౌర్జన్యంగా ఆ పొలాన్ని తన పేరుమీద పట్టాచేయించుకున్నారని తనను ఏవరు పట్టించుకోవడం లేదని తన భర్త పొలం నాపేరు మీద పట్టా చేయించాలని కలెక్టరుకు విన్నవించుకున్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు అధిక సమయంక్యూలో నిలబడకుండా సంబంధిత అర్జీదారుని సమస్యను సంబంధిత అధికారి క్షుణ్ణంగా అర్థం చేసుకొని కలెక్టరు తీసుకురావడం వల్ల సమస్య వేగవంతంగా పరిష్కారం అవుతుందన్నారు. ప్రధానంగా రెవిన్యూ, పంచాయితీరాజ్, మున్సిపాలిటి, వ్యవసాయం, ఆరోగ్య శాఖల అర్జీలు ఎక్కువగా వస్తున్న నేపధ్యంలో అడిటోరియం అవరణలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మన జిల్లా సంతృప్తి రేటు 47 శాతం ఉందన్నారు. ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల్లో కొన్ని వినతులు వెలుగోడు మండలానికి చెందిన బట్టు రమణమ్మ సర్వేనం.89/ఏలో తన భూమికి డిజిటల్ సైన్ బ్లాక్ లిస్టు నుంచి తొలగింపుకు నాలుగు నెలల నుంచి వెలుగుగోడు కార్యాలయం చుట్టు తిరిగానని ఇంతవరకు పరిష్కారం కాలేదని తెలపగా విడియోకాన్ఫరెన్స్‌లో సంబంధిత తహాశీల్దార్‌కు అదేశాలు జారీచేసి అక్కడిక్కడే ఆ సమస్యను పరిష్కరించారు. పాములపాడు మండలం కృష్ణారావు పేట నివాసి కళ్యాణ్ రైతుభరోసా పథకం మంజూరు చేయించాలని కోరారు. జిల్లా నుంచి 245 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్పందనతోనే సత్వర న్యాయం

**: చట్టపరంగా న్యాయం చేస్తాం.. : జిల్లా ఎస్పీ**

**కర్నూలు క్రైమ్,మే,01,ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నకిలీ పట్టా భూమి ఇచ్చి ఒక వ్యక్తి నన్ను మోసం చేశారని కర్నూలు బి తాండ్రపాడు గ్రామానికి చెందిన రిటైర్డు ఉద్యోగి పి జగన్నాథుడు ఫిర్యాదు చేశారు.సెంట్రల్ గవర్నమెంట్‌ఉద్యోగం ఇప్పిస్తామని ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశారని కర్నూలు. మండలం సర్వేయర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశాడని పత్తికొండ మండలం హోనూరు గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఫిర్యాదు చేశారు.నా భర్త బతికి ఉన్నప్పుడు పోలం కోనుగోలు కు ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకుగురి చేస్తున్నారని తుగ్గలి మండలం బోద్ది మడుగుల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగభూషణం లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# మరో 2 రోజులు వర్షాలు..!

## : హెచ్చరించిన వాతావరణ శాఖ



**కర్నూలు, మే 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడా భారీవానలు కురుస్తాయని తెలిపింది. విదర్భ నుంచి తమిళనాడు వరకు తెలంగాణ, కర్ణాటక మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ ప్రభావంతో ఏపీలో మరో 2 రోజులు పిడుగులతో కూడిన వర్షాలు, అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. మన్యం, కోనసీమ, ఏలూరు, కాకినాడ, ఉభయ గోదావరి, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి, కడప, అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయి. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, రైతు కూలీలు, గొర్రె కాపరులు జాగ్రత్తగా ఉండాలని, అక్కడక్కడా ఈదురుగాలులు వీస్తాయి. 10 రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు కూడా తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈదురుగాలులకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. మామిడి, నిమ్మ, అరటి, వరికి, మిర్చి పంటకు అపారమైన నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మామిడి రైతులకు సీజన్ కావడంతో వాళ్లు కూడా ఆందోళనలో ఉన్నారు. తమను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులు కోరుతున్నారు.మరోసారి వర్ష సూచన చేయడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 5 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైందంటే పరిస్థితి ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. మంగళవారం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

**ఏపీలో ఎనిమిది జిల్లాలకు ఏపీ విపత్తుల నిర్వహణ అలర్ట్ జారీ చేసింది. ఈ రోజు నేడు శ్రీకాకుళం,మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ,ఉభయగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, వైఎస్ఆర్, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడి తేలికపాటి మోస్తారు వర్షాలకు ఛాన్స్ ఉందని అంచనా వేసింది. అదే విధంగా.. ఉభయగోదావరి,కోనసీమ, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం ఉందని అప్రమత్తం చేసింది. ఇక, ఈ రోజు సాయంత్రం నుంచి రాయలసీమలో అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఎక్కడైనా ఎప్పుడైనా ఉరుములు మెరుపులతో వర్షం ఉన్నప్పుడు చెట్ల క్రింద ఉండవద్దని హెచ్చరించింది. పొలంలో రైతులు, కూలీలు, గొర్రె కాపరులు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరో వైపు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయి. పలు ప్రాంతాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలతో నష్టం జరిగింది. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగిపపోయాయి. అటు ఏపీలోనూ అకాల వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలు లతో విరుచుకుపడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం రైతులకు అపారనష్టాన్ని మిగిల్చింది. వేలాది ధాన్యం బస్తాలు నీటమునిగాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకు పోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.**

## శ్రీశైలం మల్లన్నకు.. సహస్రదీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే01,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు, వేద,ఆగమ పండింతులు పాల్గోనా న్నరు.



## భక్తుల రద్దితో కిక్కిరిసిన.. శ్రీశైలక్షేత్రం..!

**శ్రీశైలంప్రాజెక్టు,మే01,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం సోమవారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి.ఆది,సోమ రెండు రోజులు సెలువు దినాలు కావడంతో భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.





## ఎమ్మిగనూరు నుంచి.. గోనెగండ్ల వరకు నడక..!

- హారతులు ఇచ్చి ...ఆశీర్వదించిన నారీలోకం
- గోనెగండ్ల మండలంలో లోకేశ్‌కు అపూర్వ స్వాగతం
- యువనేతతో కలిసి అడుగులు వేసిన మాజీ మంత్రి అఖిలాప్రియా, మాజీ ఎమ్మెల్యే బివి

**గోనెగండ్ల మే 1 ప్రభాతవార్త** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ గోనెగండ్లకు సోమవారం సాయంత్రం చేరారు.నారా లోకేశ్‌కు గోనెగండ్ల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర హారతితో ఘనస్వాగతం పలికారు.పాదయాత్రలో భాగం గంజహళ్లి రోడ్డు దగ్గర తెలుగు దేశం పార్టీ వాల్మీకి నాయకులు వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వినతి పత్రం అందజేశారు. అలాగే తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ముస్లిం మైనారిటి సోదరులు,ముస్లిం మైనారిటి సమస్యలను పరిష్కారించాలని నారా లోకేశ్‌కు వినతి పత్రం అందజేశారు.స్టేట్ బ్యాంకు దగ్గర గోనెగండ్ల ప్రజలు నీటి బిందెలతో నారా లోకేశ్‌కు సాగునీటి,తాగునీటి కష్టాలపై వినతి పత్రం అందజేశారు. ఎస్సీ కాలనీ వాసులు ఎస్సీల సమస్యలను పరిష్కరించాలని నారా లోకేశ్‌కు వినతి పత్రం అందజేశారు.గోనెగండ్ల గ్రామ సమీపంలో నారా లోకేశ్ 1100 కిలో మీటర్లు,86వ రోజుకు చేరడంతో స్థానిక టీడీపీ నాయకులు స్థూపంతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు.నారా లోకేశ్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. పాదయాత్ర చేసుకుంటు ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు.14 కీలో మీటర్ల పాదయాత్ర గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు వరకు ఈ పాదయాత్ర సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి, మాజీ మంత్రి భూమ అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు, గుడిసే కృష్ణవేణి,వైకుంఠ ప్రసాద్, వైకుంఠ జ్యోతి,సర్పంచ్ హైమావతి, మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,తిరుపతయ్యనాయుడు ,నూరఅహ్మద్,బేతాళ బడేసాబ్, భాతర రహంతుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్నకు చెబుదాం పై.. బీ సీరియస్

**: కార్యక్రమానికి రవాణా, ఆర్ అండ్ బీ సెక్రెటరీ ప్రద్యుమ్న స్పెషల్ ఆఫీసర్**
**: స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**



**కర్నూలు, మే 01, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని అధికారులు సీరియస్ గా తీసుకోవాలని, జిల్లా, మండల, డివిజన్ స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసేందుకు ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మరియు మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ స్పందనకు మరింత మెరుగైన రూపం జగనన్నకు చెబుదాం కార్యక్రమమని కలెక్టర్ తెలిపారు. స్పందన ద్వారా అయితే అర్జీలను స్వయంగా దరఖాస్తు చేసుకుంటారని, కానీ ఈ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో అర్జీదారుడు సమస్యను 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ముఖ్యమంత్రి కార్యాలయం ఈ కార్యక్రమానికి కనెక్ట్ అయి ఉంటుందని తెలిపారు. వెంటనే జిల్లా, డివిజన్,మండల స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో ప్రాజెక్టు మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ వివరాలను డిఆర్ఓకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ లాగిన్ ను నిరంతరం ఓపెన్ చేసుకుంటూ వచ్చిన అర్జీలను బియోండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఎఎస్ అధికారులను నియమించిందన్నారు. మన జిల్లాకు రవాణా ఆర్ అండ్ బీ సెక్రెటరీ ప్రద్యుమ్నను స్పెషల్ ఆఫీసర్ గా నియమించారన్నారు.. వీరు జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.

## భారీ వర్షానికి.. పొంగిన వాగులు



**కొత్తపల్లి, మే 1,ప్రభాతవార్త:** మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ముసలిమడుగు, గోకవరం, ఎదురుపాడు, ఎం.లింగాపురం వాగులు వంకలు, నీటి కుంటలు పొంగిపొర్లాయి. దీంతో పొలాలలో మొక్కజొన్న పంట నేలకూలింది. గ్రామాలు బురదమయం అయ్యాయి.ఎండిపోయిన కుంటలు అన్ని జలంతో కళకలలాడుతున్నాయి. వర్షానికి దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు.



## నేటి నుంచి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి తిరుణాల సంబరాలు







**మిడుతూరు, మే01, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి తిరుణాల సంబరాలు నేటి నుంచి మొదలుకానున్నాయి. ఈనెల 2వ తేదీన మంగళవారం రాత్రి శ్రీ మహాగణపతిపూజ, శ్రీ చక్రరాజ పూజ, నవగ్రహా మండపపూజ, అంకురారోపణతో తిరుణాల కార్యక్రమాలు మొదలవుతాయి. 3వ తేదీన తెల్లవారుజామున శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం, 4వ తేదీన రాత్రి గరుడోత్సవం, 5వ తేదీన సాయంత్రం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదే విధంగా 6వ తేదీన ఉదయం తీర్థావళి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరగగా, సాయంత్రం పారువేట ఉత్సవం జరుగుతుంది. 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు సాయంకాలం ప్రదోష పూజలు, హోమం, బలిహరణం మొదలగు కార్యక్రమాలు జరగగా, భక్తులు స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం పొందుతారు. అదేవిధంగా తిరుణాల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వారు తెలిపారు. 6వ తేదీన ఉదయం నడిపి రాజన్న బృందం వారిచే మంగళవాయిద్యాలు, 4వ తేదీన రాత్రి గుండు పందెం, చందా, కాడిపట్లు, పోటీలు చేపట్టను న్నారు. 5వ తేదీన రాత్రి ఆర్కెస్ట్రా, శనివారం రాత్రి రేలారే రేలా దుమ్ము రేపు జానపద ఆట, పాట వంటి కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తోగురు ఆర్థర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, దేవదాయశాఖ నుంచి ఉప కమిషనర్ రాణాప్రతాప్, జిల్లా ఎండోమెంట్ అధికారి సుధాకర్‌రెడ్డిలు హాజరు కానున్నారని దేవాలయ ఈఓ గురెడ్డి తెలిపారు. మిడుతూరు గ్రామపెద్దలు, ప్రజలు, గ్రామ ప్రజల సహాయ సహకారంతో జరిగే ఈ ఉత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీదేవిభూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు పొందగలరని ఈఓ చెప్పారు.

## శ్రీశైలంలో తాత్కలిక దుఖాణాలా మజాకా..!

**: హద్దుదాటి ఇష్టారాజ్యాంగ స్థల అక్రమణలు...?**



2లో

**శ్రీశైలంప్రాజెక్టు,మే01,ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రపరిదిలో పద్మశాలీయల సత్రం ప్రాంతంలో తాత్కలిక దుఖాణాలు హద్దుదాటి ఇష్టారాజ్యాంగా స్థల అక్రమణలు చేసుకోని తమను అడిగేవారు లేరన్న తీరులో యదేచ్ఛగా వ్యాపారాలు నిర్వహించుకోవడం చర్చానీయాంశంగా మారింది. దేవస్థానం రికార్డుల్లో ఒక తాత్కలిక దుఖాణానికి మాత్రమే బాడుగ చెల్లిస్తూ రెండు లేక మూడు దుఖాణాలంతా స్థలంను అక్రమించుకోని దర్జాగా వ్యాపారం నిర్వహించుకోవడం అ ప్రాంతంలో చర్చానీయాంశంగా మారింది.కాగా తాత్కలిక దుఖాణాలను సైతం శాశ్వత దుఖాణాల మాదిరిగా ఏర్పాటు చేసుకోని దేవస్థానం ఆదాయానికి గండికోట్టడం జరుగుతుందని కొందరి వ్యాపారస్థులల్లో విమర్శలు గుప్పుమంటున్నాయి.యద్దేచ్ఛగా అదిక స్థలం అక్రమణా చేసుకోని వ్యాపారాలు చేస్తున్న దుఖాణాలపై దేవస్థానం అదికారులకు తెలిసినట్టేనా...? లేక తెలియనట్టేనా...? తెలిసిఉంటే ఈ విధమైన స్థల అక్రమణపై రెవిన్యూ అదికారులు చర్యలేందుకు గైకోనడంలేదు...? ఇందులో ఎమైన అంతర్యం దాగి ఉండలేదు గదా సుమా...? దేవస్థానం ఆదాయంకు గండికొడుతున్న వ్యాపారస్థులపై రెవిన్యూ అదికారులకు కొంతైన నిఘా ఉండాలి కదా...? ఈ నిఘా కొరవడడమే తరువు ఇష్టారాజ్యంగా అక్రమణలకు దిగడం,క్రొత్తగా అక్కడ అక్కడ తోపుడు బండ్లు,దుఖాణాలు వెలియడం తెరవేనుక సూత్రదారు లేవరనేది వెలుగు చూడాల్సి ఉంది. ఇది క్షేత్రంలో పరిపాటిగా మారింది. అక్రమణలకు దిగిన దుఖాణాదారులు కట్టేది మేము ఒక రశీదుకు మాత్రమేనైన మా వద్ద రెవిన్యూ అదికారులు కొందరు అపరాద రుసుము క్రింద వస్నూళ్లు చేస్తున్నారని బహిరంగంగానే దుఖాణాదారులు మాట్లడటం గమనార్హం. ఇది సత్యమైన విషయమేనా...?అన్నది రెవిన్యూ..

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

**హాలహర్వి,మే 1,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కామినహాల్ గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల సోమవారం ఉదయం రెండు గేదెలు మృతిచెందాయి. దీంతో వరుస విద్యుత్ ప్రమాదాలు జరుగుతుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ షాక్ వల్ల ఆదివారం వేకువజామున చైతన్య అనే యువకుడు కూడా చనిపోయాడు. ఆ ప్రమాదం మరువక ముందే సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతిచెందడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో వరుస విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోయారు. గ్రామాల్లో ఎటుచూసినా విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని అలాగే విద్యుత్ స్థంబాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న ఈదురుగాలులు,భారీ వర్షాలకు విద్యుత్ వైర్లు తెగి కింద పడిపోయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు స్పందించకుండ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ షాక వల్ల గేదెలు మృతిచెందిన సంఘటన తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు కామినహాల్ గ్రామానికి వెళ్లారు. అధికారులను గ్రామస్తులు ముట్టడించి మీ నిర్లక్ష్యం వల్లే గ్రామాల్లో విద్యుత్ షాక్‌తో ప్రాణాలు పోతున్నాయని వారిని నిలదీశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. స్పందించిన విద్యుత్ శాఖ డిఈ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో కిందకు వేలాడుతున్న వైర్లను సరిచేస్తామని,శిథిలావస్థకు చేరుకున్న స్థంబాలను మార్చి విద్యుత్ ప్రమాదాలు జరుగకుండ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం తహశీల్దార్ మల్లికార్జున మాట్లాడుతూ ఆదివారం కామినహాల్ గ్రామంలో మృతిచెందిన చైతన్య కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ జంబన్న,ఆర్ఐ రామారావు,విఆర్ఓ రాఘవేంద్రస్వామి తదితరులున్నారు.

# పోరాట పతాకాన్ని ఎత్తిపడుదాం

: ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడుదాం

: 137 మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ, ప్రదర్శన : ఐ ఎఫ్ టీ యూ




**కర్నూలు, మే 01, ప్రభాతవార్త :** పోరాట పతాకాన్ని ఎత్తిపడుదాం ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టీ యూ) నగర అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ పిలుపునిచ్చారు.సోమవారం కర్నూలు నగరంలో నంద్యాల చెక్ పోస్ట్, బిల్లా గేట్, గుత్తి పెట్రోల్ బంక్ మరియు పారిదేంపాడు గ్రామంలో సుత్తి కొడవలి జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం సి క్యాంప్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కె.భాస్కర్, ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు రంగనాయకులు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి రమేష్, మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను హరించి వేస్తూ,యూనియన్ ల నిర్మాణం,వేతనాలు పెరుగుదల,సౌకర్యాలు ఏవీ కూడా అడికే దిక్కులేకుండా కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుతున్నారని అన్నారు. చికాగో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినంను నేడు కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు 12 గంటలకు మార్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేస్తుందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం నెలకు 27 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఆస్తులను అమ్మకానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటానికి కార్మికుల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుజాతమ్మ, ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్(ఐ ఎఫ్ టీ యూ) జిల్లా నాయకులు చిన్న, దేవేంద్ర గౌడ్, రవి, మహేష్,శివ,రాజు పీవైఎల్ నగర అధ్యక్షుడు రాము, ప్రభాకర్, దినేష్,ప్రభాస్, జస్వంత్, సూరి మొదలైన వారు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో తాత్కలిక దుఖాణాలా మజాకా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అదికారులు స్థల అక్రమణ దుఖాణాదారుల వద్దకు పరిశీలనకు వెళితే కాని లోగుట్టు బయట పడదంటున్నారు మరి కొందరు దుఖాణాదారులు.నిప్పు లేనిదే పోగరాదు కదా అన్న సామేతలా...?ఈ దుఖాణాదారుల మాటల్లో వినిపిస్తున్న లోగుట్టు పైకం...? అప్పగింత ఎంత వరకు అన్నది కూడా నిగ్గతేలాల్సిన అవసరం ఎంతైన ఉందంటున్నారు కొందరు దుఖాణాదారులు.దేవస్థానం అదాయం గండి కొడుతూ అదిక స్థలం అక్రమించిన వారిపై అదికారులు చర్యలు తీసుకోని స్థల అక్రమణను తగ్గించి దుఖాణాలు నడుపుకోవడమా...? లేక అక్రమణ స్థలంకు కూడా దేవస్థానంకు ఆదాయం సమకూరే విధంగా బాడుగలు వస్సూళ్లు గావించడమా అనేది రెవిన్యూ అదికారుల పరిశీలనలో వెల్లడికావాల్సి ఉంది.ఈ స్థల అక్రమణలపై దేవస్థానం ఉన్నతాదికారులు చోరువ చూపి పరిశీలన అనంతరం చర్యలకు ఉపక్రమించాలని మరి కొందరు దుఖాణాదారులు అదికారులను కోరుతున్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఆలూరు,మే 1,ప్రభాతవార్త :** ఆలూరు తెలుగుప్రభ విలేకరి పత్తికొండ రాజుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఏపియుడబ్ల్యుజె నాయకులు చంద్రమోహన్,శ్రీధర్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో లండన్ క్రిస్టియన్ మిషన్‌కు సంబంధించిన భవన్‌ను అదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకోవడంపై వార్తలు రాసినందుకు గాను తెలుగుప్రభ ఆలూరు రిపోర్టర్ పత్తికొండ రాజుపై దాడి చేయడం అమానుషమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లండన్ మిషనరీ భవన్ మాకు సంబంధించింది నీవు వార్త ఎలా రాస్తావంటూ అదేగ్రామానికి చెందిన కొంతమంది మూకుమ్మడిగా దాడి చేసి పిడిగుద్దులు గుద్దారని వెంటనే ఏపియుడబ్ల్యుజె ఆద్వర్యంలో ఆలూరు ఎస్ఐకు ఫిర్యాదు చేశామన్నారు. విలేకరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్రి,భీమా, కృష్ణ,గోపాల్,రామ్మోహన్,గోపాల్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## 4న మధు హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**హొళగుంద,మే 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో మధు హాస్పిటల్ వారి ఆద్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యువనేత ఎస్‌కె గిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌కె గిరి మాట్లాడుతూ 4న ఎల్లార్తి గ్రామ సచివాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని గ్రామస్తులే కాకుండ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా వచ్చి ఈ వైద్యశిబిరంలో చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. ఈ వైద్యశిబిరంలో అన్ని రోగాలకు చూడబడునన్నారు. మహిళలకు మహిళా డాక్టర్ వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి నీరజ్,మహిళా పోలీస్ ధనలక్ష్మి,ఆశా వర్కర్ మహేశ్వరి,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల రెపరెపలాడిన ఎర్రజెండా

**నందికొట్కూరు,మే 1,ప్రభాతవార్త:** 137వ మేడే సంధర్భంగా వాడవాడలో ఎర్రజెండా రెపరెపలాడింది. సోమవారం ఉదయం నుండే వామపక్ష నాయకులు కార్యకర్తలు కార్మికులు పట్టణంలో ర్యాలీలు నిర్వహించి ఆనందోత్సవంగా మేడేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. 137 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్‌లో కార్మికులు పోరాటం ప్రాణ త్యాగాల వల్ల ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. భారతదేశంలో అనేక ప్రజా సంఘాలు ఏర్పడ్డాయని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 44 కారిఈ్మక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించడంతో కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందన్నారు..జాతీయ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేయడం వలన దేశసార్వభౌమాధికారం దెబ్బతిందన్నారు. అలాగే సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, వివిధ ప్రజా సంఘాలు మేడేను ఘనంగా నిర్వహించారు.

## తాగు సాగు నీటి సమస్యలను పరిష్కరించని జగన్ ప్రభుత్వం

**గోనెగండ్ల మే 1 ప్రభాతవార్త :** పాదయాత్ర సందర్భంగా గోనెగండ్లకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను గోనెగండ్ల కు చెందిన రైతులు,గ్రామస్తులు కలిశారు.తాగు,సాగు నీటి సమస్యలను జగన్ ప్రభుత్వం పరిష్కరించడం లేదని గోనెగండ్లకు చెందిన గ్రామస్థులు,రైతులు అన్నారు.వారి సమస్యలను వినతి పత్రం ద్వార లోకేష్ కు తెలిపారు.గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో గత 15 ఏళ్లుగా 4 రోజులకు ఒక సారి కొళాయిలకు తాగునీరు విడుదల అవుతుందని దీంతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు తెలిపారు.గత ప్రభుత్వం ఆర్‌డీఎస్ కుడి కాలువ పనులను ప్రారంభిస్తే జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.తుంగభద్ర ప్రాజెక్టు పై అప్పర్ భద్ర ప్రాజెక్టు కట్టకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకోవడం లేదన్నారు.ఇందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ రాయలసీమ బిడ్డను అని చెప్పుకునే జగన్ రాయలసీమలో మంచినీటి సమస్యను తీర్చక పోవడం దారుణం అన్నారు.అర్‌డీఎస్‌కు టీడీపీ ప్రభుత్వంలో రూ.1986 కోట్లు కేటాయిస్తే జగన్ ప్రభుత్వం నిధులను నిలిపి వేసిందన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పనుల ప్రారంభిస్తామన్నారు.ఎల్లెల్సీ కాలువ ఆధునికికరణ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు.

## మజ్జిగ పంపిణీకి శ్రీకారం

**కోడుమూరు, మే 1, ప్రభాతవార్త :** మండుతున్న ఎండలకు అల్లాడి పోతున్న జనంకు చల్లని మజ్జిగను అందించేందుకు స్థానిక వైకాపా నాయకులు ముందుకు వచ్చారు. కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జు వైకాపా సమన్వయకర్త కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పరస్కరించుకొని గత 20 రోజుల నుంచి కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షుడు డీలర్ క్రిష్ణారెడ్డి ప్రజలకు నిరవధికంగా చల్లని మజ్జిగను పంపిణీ చేస్తూ ప్రజల నీరజనాలను పొందుతున్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఖర్చుతో కూడుకున్నప్పటికీ వేసవి తాపానికి ప్రతి రోజు 200 లీటర్ల చల్లని మజ్జిగను ప్రజలకు అందిస్తున్నడంతో మజ్జిగను తాగేందుకు జనం ఎగబడుతున్నారు. ఈ కార్య క్రమాన్ని చేపట్టిన వైకాపా నాయకులను జనం హర్షిస్తున్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎండ వేడిమి తగ్గే వరకు కొనసాగిస్తామని వైకాపా నాయకులు క్రిష్ణారెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**హాలహర్వి,మే 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్వి సమీపంలో సోమవారం ఉదయం కారు-ట్రాక్టర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అశ్విని,చంద్రశేఖర్ అనే ఇద్దరు తమ కుటుంబ సభ్యులతో బళ్లారి నుంచి దైవదర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా హాలహర్వి సమీపంలో ఓ ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశ్వినికి, చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చంద్రశేఖర్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ విజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని చికిత్స కోసం అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## కోడుమూరులో ఘనంగా మేడే సంబరాలు

**కోడుమూరు, మే 1, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా జరిగే మేడే వేడుకల్లో భాగంగా సోమవారం కోడుమూరులోని వామపక్ష పార్టీలు ఘనంగా 137వ మేడే వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలకు వామపక్ష పార్టీలైన సిపిఐ,సిపిఎం పార్టీల జిల్లా నేతలు జగన్నాథం,మునెప్ప,సిపిఎం నాయకురాలు ఉమాదేవిలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా వామపక్ష పార్టీల కార్యాలయాల్లో కమ్యూనిష్టుల నేతలు ఎర్ర జెండాలను ఎగుర వేశారు. అనంతరం ఈ వేడుకల గురించి నేతలు ప్రపంచ వ్యాప్తంగా జరిగే కార్మిక దే సంబరాల ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాలను అదోగతి పాలు చేస్తున్నాయని వీటిని ఎదుర్కొనేందుకు కార్మికులంతా ఏకంగా కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వామపక్ష పార్టీల అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పట్టణ పురవీధుల గుండా ప్రదర్శినలు చేశారు. వామపక్ష పార్టీల నాయకులు బి.రాజు,బి.క్రిష్ణ,రాముడు, మునుస్వామి, దూళ్లభాస్కర్, షేర్‌ఖాన్, తిమ్మప్ప, సుంకన్న, వెంకటేశ్వర్లు, మధు,భాష, ఓబులేషు,ధవలేశ్వరమ్మ, సులోచనమ్మ, సువర్ణమ్మ, మంజుల, గఫూర్‌మియ్యా, వీరన్న,రాజు, గంగాధర్, కె.మధుబాబు, కర్రె శంకర్,బుడ్డప్ప, గిడ్డయ్య,అంగన్‌వాడీ కార్యకర్తలు అరుణ,రజియా,సువేద,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## యల్.నగరంలో వీరబ్రహ్మాం స్వామి తిరుణాల

**వెల్దుర్తి,మే1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యల్.నగరం గ్రామంలో సోమవారం వీరబ్రహ్మేంద్రస్వామి 42వ తిరుణాల మహోత్సవం గ్రామపెద్దలు,నిర్వాహకుల నడుమ అశేషసంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొనగా వైభవంగా జరిగింది.గత రెండురోజులుగా నిర్వహిస్తున్న ఈ తిరుణాలో వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేకపూజలతో పాటు మంగళహారతి,మహానైవేద్యం,భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.రాత్రి పంచామాంకములు నాటకం నిర్వహించారు.మే2వ తేదిన పాలపండ్ల ఎద్దులకు రాతిదూలం పందెం పోటీలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.పోటీల్లో గెలిచిన వారికి మొదటిబహుమతి రూ40వేలు,రెండోబహుమతి రూ.30వేలు,మూడోబహుమతి రూ.20వేలు,నాల్గవబహుమతి రూ15వేలు,ఐదవబహుమతి రూ.10వేలు నగదు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు డి.విజయ్‌మోహన్‌రెడ్డి,డి.సాయినాథ్‌రెడ్డి,డి.నరేంద్రనాథ్‌రెడ్డి,మాజీ జడ్పీటిసి సభ్యులు డి.సమీర్‌కుమార్‌రెడ్డి,డి.బ్రహ్మానందరెడ్డి,డి.జగదీశ్వరరెడ్డి గ్రామసర్పంచ్ కురువ మహేశ్వరి పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని పరిశీలించిన సెంట్రల్ టీమ్

**సిబెళగల్,మే1,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ సిస్టమ్ స్ట్రాంగనింగ్ ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్న సర్వీసులను సెంట్రల్ టీమ్ సభ్యులు సోమవారం పరిశీలించారు.ఇందులో భాగంగా వారు ఆసుపత్రి పరిసరాలను,రికార్డుల నిర్వాహణ,ఓపీ,ప్రసూతుల సంఖ్య, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లు,విలేజ్ హెల్త్ సెంటర్లను పరిశీలించారు.సర్వీసుల పట్ల టీమ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ గురురాజేష్,డాక్టర్ గురురాజకృష్ణ మరియు వెంక్రటావ్,డాక్టర్ మధుకుమార్‌రెడ్డి,సిహెచ్‌వో ఉమామహేశ్వరి,హెచ్ఈ ఆదినారాయణ,హెల్త్ సూపర్‌వైజర్ మంగమ్మ,పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరన్నగట్టు కొండపై ముగిసిన ఉరుసు మహోత్సవాలు

**వెల్దుర్తి,మే1,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని వీరన్నగట్టు కొండపై వెలసిన వన్నూర్‌షావలి స్వాముల ఉరుసు మహోత్సవం ముగిసింది.స్వామివారికి గంథం,ఉరుసు,కీస్తీబండి ఊరేగింపుతో ఈ ఉరుసు మహోత్సవాలు ముగిశాయి.అదే రోజు స్వామి వారి జార్తాలను నిర్వాహకులు చేశారు.భక్తులు ఉరుసును విజయవంతం చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి**

**బేతంచెర్ల,మే1,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు.సోమవారం పట్టణంలోని బేగరిపేటకు చెందిన భరత్ అనే యువకుడికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన రూ.1.20లక్షల చెక్కును వారు అందజేశారు.అనేక రకాలుగా ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ఆర్థిక చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు.భరత్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం చేసిన ఖర్చులకు తోడుగా ఈ ఆర్థిక సహాయాన్ని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించడం జరిగిందని వారన్నారు.దీనిని సద్వినియోగపరుచుకోవాలని బాధితుడికి హితవు పలికారు.వారితోపాటు మండల ఉపాధ్యక్షులు రంగస్వామి,బేగరిపేట వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వరకట్న వేధింపుల కేసు నమోదు

**బేతంచెర్ల,మే1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌కు చెందిన హోసూరు మౌనిక తన భర్త సందీప్,మామ,ఆడపడుచులు అదనపు వరకట్నం తీసుకురావాలని వేధిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు.సిమెంట్‌నగర్‌కు చెందిన మౌనికకు నంద్యాలకు చెందిన సందీప్‌బాబుకు వివాహమైంది.నాటి నుండి అదనపు వరకటన్ం కోసం తన భర్త సందీప్‌బాబుతోపాటు మామ రామసుబ్బయ్య,ఆడపడుచు యోగేశ్వరి శారీరకంగా,మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమాలు ఉధృతం

**పత్తికొండ,మే 1,ప్రభాతవార్త :** కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమాలు ఉధృతం చేద్దామని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,డి రాజాసాహెబ్‌లు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఏఐటియుసి ఆద్వర్యంలో 137వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా మేడే వర్థిల్లాలి,ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేస్తూ కార్మిక ప్రదర్శన చేపట్టారు. అనంతరం నాలుగు స్థంబాల మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి దివ్య హాజరై కార్మికులనుద్దేశించి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 44కార్మిక చట్టాలను కేవలం 4కోడ్‌లుగా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలన్నారు. కార్మిక ప్రదర్శన ముందు చిన్నారుల కోలాటం ప్రజలను ఆకట్టుకుంది. ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఏఐటియుసి తాలుక కార్యదర్శి రంగన్న,తుగ్గలి,మద్దికెర మండలాల కార్యదర్శులు సుల్తాన్,నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్, కారన్న,తిమ్మయ్య, గురుదాస్,ప్రజా సంఘాల నాయకులు వెంకటరాముడు,పెద్ద ఈరన్న,అల్తాఫ్, నజీర్, హనుమేష్,పెద్దయ్య, రాజప్ప,సుంకమ్మ,నాగరాజు,లక్ష్మన్న,ఉచ్చన్న,హమాలీ,ఆటో యూనియ్,పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రాతకోటలో ఘనంగా 137వ మేడే ఉత్సవాలు

**పగిడ్యాల, మే 1,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ప్రాతకోటలో సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం 137వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ జెండాను ఆవిష్కరించారు. కార్మికులు అనేక పోరాటాల ప్రాణత్యాగం ఫలితంగా హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమిలేదు బానిససంకెళ్లు తప్పవనీ తమ హక్కుల కోసం పోరాటం చేయవలసి అవసరం ఎంతైనావుందనీ అబ్దుల్ మజీద్ పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలోఉస్మాన్, కలాం,సుగాలి శేఖర్ షాకీర్, గోవింద్, రాముడు, అంచన్న, యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కుప్రెషర్ సుజోక్ శిబిరం ప్రారంభం

**ఆదోని,మే 1,ప్రభాతవార్త :** ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఏవిఓపిఎ) అవోపా అండ్ అవోపా మహిళా విభాగ్ వారి ఆద్వర్యంలో అక్కుప్రెషర్ సుజోక్ 6రోజుల శిబిరాన్ని సోమవారం టిజి పాండురంగయ్య శెట్టి,రాచోటి సుధాకర్, విట్టా రమేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ నుండి వచ్చిన డాక్టర్స్ తనరాజ్ చౌదరి,రేవంత్ చౌదరిలు మాట్లాడుతూ ఈ అక్కుప్రెషర్‌తో బిపి,షుగర్,థైరాయిడ్,కీళ్ల నొప్పులు,గ్యాస్ట్రిక్,అల్సర్, ఉబకాయం,ఉబ్బసం,చెవి,ముక్కు,గొంతు నొప్పులు, సయాటిక వంటి ఎన్నో రోగాలు నయం చేసుకోవచ్చని తెలిపారు. మే 1 నుండి 6వ తేదీ వరకు రోజు ఉదయం 8గంటల నుండి రాత్రి 8గంటల వరకు,27స్లాట్స్‌లో 100మంది దాకా చికిత్స అందచేస్తామని అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. సుమారు రూ.5వేలు విలువైన ఈ చికిత్స అర్హులైన వారికి ఉచితంగా కూడా చేస్తామని సెక్రటరీ మిరియాల శ్రీధర్ తెలిపారు. ఇంకా ఇలాంటి ఎన్నోమంచి సర్వీస్ క్యాంపులు నిర్వహిస్తామని అవోపా మహిళా విభాగ్ అధ్యక్ష,కార్యదర్శులు,ట్రెసరర్‌లు బూదురు సంగీత,వంకదారు మమత శ్రీ,ప్రతాప్ హిమబిందులు తెలిపారు. ఈ శిబిరంలో ఎంతో మందికి రోగం నయం కావడానికి కృషి చేసిన అవోపా నాయకులు ప్రతాప్ ఈరన్నశెట్టి, సాయినాథ్,రంగనాయకులు,వంకదారు గీత,యశోద,పరిమళ లావణ్య,ముక్త పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**తుగ్గలి,మే 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి,జొన్నగిరి గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల్లో 137వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జొన్నగిరిలో కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,తుగ్గలిలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆద్వర్యంలో మేడేను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని పోరాడి సాధించుకున్న చట్టాలను ఒక కలం పోటుతో కేంద్రం రద్దు చేస్తుందని ధ్వజమెత్తారు. హక్కుల కోసం ఉద్యమిస్తే..పోరాడితే..ప్రశ్నిస్తే..అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం నాయకులు,కార్యకర్తలు,కార్మికులు,కర్షకులు పాల్గొన్నారు.

## కార్మీక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీ

**ఆత్మకూరు,మే 1,ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం 44 కార్మీక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మీక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని ఐక్యంగా ఎదుర్కోవలసిన సమయం వచ్చిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు రజాక్, రామ్‌నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్ పిలుపు నిచ్చారు. సోమవారం 137వ మేడే సంధర్భంగా సదర్శన వర్మ భవనం నుంచి బస్టాండ్, గౌడ్ సెంటర్, కప్పలగుంట, తిక్కయ్యస్వామి ర్యాలీలు నిర్వహించి పలుచోట్ల ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు కార్మీక వర్గాల పోరాటాల వలన సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, అమెరికాలోని చికాగో నగరంలో కార్మీకులు చేసిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం సాధించారని, ఆనాడు జరిగిన పోరాటస్పూర్థితో కార్మీకులందరు కలిసి కట్టుగా పోరాటాలు చేసి నరేంద్రమోడీ వ్యతిరేక విధానాలను ఎండకట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మీకులు, వివిధ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

## సిపిఐ-ఏఐటియుసి ఆద్వర్యంలో మేడే వేడుకలు

**హొళగుంద,మే 1,ప్రభాతవార్త :** సిపిఐ-ఏఐటియుసి ఆద్వర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈబిసి,సిపిఐ కాలనీలో మేడే సందర్భంగా ఏఐటియుసి జెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్నలు జెండాను ఎగురవేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగలు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకున్నదని ఆ హక్కుల పరిరక్షణకు కార్మిక వర్గం సంఘటితం కావాలని ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటియుసి నాయకులు,కార్మికులు,రైతుసంఘం నాయకుడు మౌలాసాబ్,మస్తాన్,నూరుల్లా, భాష,సలాం సాబ్,రాజాగౌడ,మల్లయ్య,నాగరాజు,యూసుఫ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన సందర్భంగా గుర్రపు పందెం పోటీలు

**మిడుతూరు, మే01, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మిడుతులో మద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన గుర్రం పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కాతా రామచంద్రారెడ్డి ప్రారంభించారు. గుర్రపు పందెంల పోటీల్లో 13 గుర్రాల్లు పాల్గొనగా మొదటి బహుమతి కర్నూలుకు చెందిన చాంద్‌బాషా, రెండో బహుమతి అలూలక్రుకి చెందిన గఫూర్‌మియా, మూడో బహుమతి వీపనగండ్ల గ్రామానికి చెందిన బడేబాషా, నాలుగో బహుమతి మిడుతూరుకు చెందిన మూర్తుజావలి, ఐదో బహుమతి నందికొట్కూరుకు చెందిన గౌసులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో కాతా రామచంద్రారెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ కాతా రమేష్‌రెడ్డిల పర్యవేక్షణలో జరిగాయి. ఈ పోటీలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

## నారా లోకేష్‌కి వినత పత్రం అందజేత

**గోనెగండ్ల మే 1 ప్రభాతవార్త :** విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు డెమోక్రటిక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్,డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రలు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రంలోని డిమాండ్స్ సిబిఎస్ఇ 10వ తరగతి సిలబస్‌లో డార్విన్ పరిణామ సిద్దాంతాన్ని కొనసాగించాలి ,రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ఉపాధ్యాయ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి,ఎస్సీ బిసి సంక్షేమ హాస్టల్‌కు డైట్ చార్జీలు పెంచాలి,అదేవిధంగా సోంత భవనాలు నిర్మించాలి,సన్న బియ్యం అమలు పరచలి.ఫీజురిఎర్స్మెంట్ పాత విధానంలో ఇవ్వాలి.నూతన విద్యా విధానం ప్రకారం ప్రి ప్రైమరీ,ప్రైమరీ తరగతులు టిటిసి అభ్యర్థులను మాత్రమే అర్హులుగా పరిగణించాలి.ప్రతి పాఠశాలకు ఇక వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి.రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యా విధానంలో మూసివేసిన ప్రతి పాఠశాలలో యధావిధిగా కొనసాగించాలి. కానిస్టేబుల్,ఎస్ఐ అర్హత పరీక్షలలో జరిగిన పరీక్షా పత్రంలో తప్పులు ఉన్నటువంటి ప్రతి ప్రశ్నకు అభ్యర్థులకు మార్కుల కలపాలి అని వారు కోరారు.

## బాలిక అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**ఆదోనిటౌన్, మే01, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఎం.ఎం.కాలనీలో నివాసముంటున్న పెంచులమ్మ మనవరాలు శ్రావణి(15) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. ఈ మేరకు స్థానిక గాయత్రీ ఫోటో స్టూడియో నిర్వాహకుడు వెంకటరమణ బాలిక అంత్యక్రియలకు రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రావణి పుట్టినప్పుడు తల్లిదండ్రులు మృతిచెందారు. పుట్టిన బిడ్డను అమ్మమ్మ నరసమ్మ, అవ్వ పెంచులమ్మ పెంచుతూ వస్తున్నారు. ఆ బాలిక పుట్టుకతోనే మూర్చవ్యాధి ఉండేదని, దీంతో అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంత్యక్రియలకు సాయం అందించి వెంకటరమణ మానవత్వాన్ని చాటుకున్నారు.

## అరుణాచల దర్శనం కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు

**ఆదోనిలీగల్, మే01, ప్రభాతవార్త ;** ఈనెల 5వ తేదీన అరుణాచలేశ్వర దర్శనం, గిరి ప్రదక్షిణ యాత్ర నిమిత్తం 4వ తేదీన పత్తికొండ నుంచి అరుణాచలం దర్శనం యాత్రకు వెళ్లే భక్తులకు సూపర్‌లగ్జరీ బస్‌ను నడుపుతున్నట్లు ఆదోని డిపో మేనేజర్ రఫిక్ తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణంలో దర్శనీయ స్థలాలైన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకొనే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ స్పెషల్ సర్వీసులకు అడ్వాన్సు రిజర్వేషన్ సౌకర్యం ఉందన్ననరు. ఆన్‌లైన్‌లో కూడా రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఏపీఎస్ఆర్‌టీసీ ఆన్‌లైన్ డాట్ ఇన్ ద్వారా బుక్ చేసుకోవచ్చున్ననరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక బృందంగా కనీసం 35 మంది వచ్చినచో వారికి ప్రత్యేక బస్సు కోరుకున్న మార్గంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## పారిశుద్ధ్య కార్మికులతో మేయర్ మే డే వేడుకలు

**కర్నూలు మున్సిపల్, మే 1, ప్రభాతవార్త:** సోమవారం కార్మిక దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్‌సమీపంలోని స్థానిక సుందరయ్య సర్కిల్ నందు కార్మికుల విగ్రహాల వద్ద మేయర్ బి వై రామయ్య నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మే డే వేడుకలు జరుపుకున్నారు. కోవిడ్‌సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల పనితీరు గుర్తుచేసుకున్నారు. అనంతరం కార్మికులకు మిఠాయిలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునెమ్మ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, నాయకులు మల్లిలు పాల్గొన్నారు.

## మాయలూరులో నేటి నుంచి పెద్దమ్మ జాతర

**ఉయ్యాలవాడ, మే 1, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు గ్రామంలో నేటి నుంచి రెండు రోజుల పాటు పెద్దమ్మకు జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, వైస్ సర్పంచ్ షెక్షావలిరెడ్డి (బుజ్జి) గ్రామపెద్దలు తెలిపారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం ఈ గ్రామంలో పెద్దమ్మ జాతర జరిగిందని ఇంత వరకు జాతర జరగలేదని ఇప్పుడు జరిగే జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని సుదూర ప్రాంతాల వచ్చిన బంధువులు, విదేశాల నుంచి బంధువులు స్నేహితులతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొని అంగరంగవైభవంగా ప్రతిదేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలునిర్వహిస్తున్నామని రెండు రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం ఉంటుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**- కరువు భత్యం జీఓ విడుదల**

**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2022 జనవరి1 నుంచి రావాలిసిన కరువు భత్యం ప్రభుత్వం డిఏ జీఓ 66, పెన్షనర్లకు జీఓనం.67 సోమవారం జారీచేస్తు ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఈమేరకు కొత్త డిఏను జూలై 1 2023 నుంచి జీతంతో కలిపి ఇస్తారు. జనవరి 2022 నుంచి జూన్ 2023 వరకు ఇవ్వాల్సిన డిఏ బకాయిలను సెప్టెంబర్, డిసెంబరు 2023 మరియు 2024 మార్చి నెలలో మూడు సమాన వాయిదాల్లో ఈ ఆర్థికసంవత్సరంలో చెల్లిస్తారు. కొత్త డిఏతో కలిపి మొత్తం 22.75 శాతం అవుతుంది.ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఈ జీఓ జారీ అయినట్లు తెలిపారు.

## న్యాయం జరిగే వరకు పోరాడుతాం - అజిత్‌రెడ్డి

**అవుకు,మే1,ప్రభాతవార్త:** భూమి కబ్జాకు గురైన బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అవుకు మండల జనసేన అధ్యక్షులు అజిత్‌రెడ్డి తెలిపారు.అవుకు మండల జనసేన అధ్యక్షులు అజిత్‌రెడ్డి,జనార్ధన్‌లు సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను ఆశ్రయించారు.ఈ సందర్భంగా అజిత్‌రెడ్డి మాట్లాడుతూ 1972లో భూపంపిణీ పథకం కింద భూమిలేని నిరుపేదలకు సంజామల గ్రామంలో 52మంది నిరుపేద రైతులకు భూమిని పంపిణీ చేయడం జరిగిందని ఈ భూపంపిణీలో సాధు కుళాయి తండ్రి సాధు వెంకటయ్య కూడా ఒక లబ్దిదారుడు.ఒకరికి ప్రభుత్వం 0.50సెంట్ల భూమిని 41వ సర్వేనంబర్‌లో మంజూరు చేసింది.భూమి మంజూరు అయినప్పటి నుండి సాధు వెంకటయ్య అతని కుటుంబ సభ్యులు అనుభవంలో ఉంటూ సాగు చేసుకునేవారు.సాధు వెంకటయ్య పేరునా పట్టాదారు పాస్‌బుక్ కూడా మంజూరు చేశారని తెలియజేశారు.కాని కొన్ని సంవత్సరాల క్రితం రెవెన్యూ రికార్డులల్లో సాధు వెంకటయ్య పేరును తొలగించి మరొకరి పేరు నమోదు చేయించుకున్నట్లు వారు తెలిపారు.ప్రభుత్వం మంజూరుచేసిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. ఫిర్యాదును జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు వారు తెలియజేశారు.అధికారులు సాధు వెంకటయ్య వారసులకు ఆ భూమిని ఇవ్వవలసిందిగా వారు కోరారు.

## జెడ్పీపాఠశాలలో ఖోఖో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ

**పగిడ్యాల, మే 1 ప్రభాతవార్త** : పగిడ్యాల జెడ్పీపాఠశాలలో సోమవారం వేసవి ఖోఖో శిక్షణా కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడంతోపాటు వారిని ప్రోత్సహించి ప్రతిభావంతులుగాతీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయల చేత ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు. క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు రాగన్న, రమణారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవం రోజు కార్మికులకు విధులు

**మద్దికెర, మే 1, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన మద్దికెరలోని పంచాయతీ, తహశీల్దార్, ఎంపిడిఓ తదితర ప్రభుత్వ కార్యాలయాలలో కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడానికి సెలవు అడిగినప్పటికీ అధికారులు అంగీకరించకపోవడంతో ఆసహనం వ్యక్తం చేశారు. లేబర్‌యాక్ట్ ప్రకారం ప్రతి కార్మికునికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల యందు ఆ దినం సెలవు కోరిన యడల మంజూరు చేయాలి కానీ మండలంలో అధికారులు కార్మికుల జీవితాలతో కాలయాపన చేస్తున్నారని మండల సిఐటియు అధ్యక్షుడు బురుజుల రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్క కార్మికునికి సమన్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని కార్మికుల హక్కులను భంగం కలిగించకుండ కాపాడాలని ఆయన కోరారు. అదేవిధంగా మేడే సందర్భంగా కార్మికుల ఆధ్వర్యంలో వారి విధులు అనంతరం జెండావిష్కరణ నిర్వహించి వారి హక్కుల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలోని కార్మికులు పాల్గొన్నారు.

## జగన్ నిజస్వరూపం త్వరలో సిబిఐ దర్యాప్తు ద్వారా వెల్లడికానుంది

**పత్తికొండ, మే 1, ప్రభాతవార్త** : రాష్ట్రంలో ఆటవిక, రాక్షసపాలన సాగిస్తున్న జగన్ పూర్తి నిజస్వరూపం త్వరలో సిబిఐ దర్యాప్తు ద్వారా వెల్లడి కానుందని తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు రామానాయుడు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి జగనాసుర అవినీతి నేర రావణాసుర పోస్టర్‌ను ఒక్కో తలను చించుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఎ1 ఖైదీగా ఉన్నాడని, భూమాఫియా, మైనింగ్, లిక్కర్ మాఫియా, రైతు వ్యతిరేక, రాబందు పాలన, బాబాయి హంతకులు, భస్మాసురుడు, అపద్దాల కోరు ముఖ్యమంత్రి అన్నారు. అధికారం కోసం కోడికత్తి డ్రామా, బాబాయి హత్యలను వాడుకుని అందుకు సంబంధించిన ఆధారాలను తుడిచివేసే ప్రయత్నం చేస్తుండడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్య గురించి క్షుణ్ణంగా తెలిసి తన సొంత పత్రిక, చానల్ ద్వారా నారాసుర రక్తచరిత్ర అంటూ చంద్రబాబుపై హేయమైన ప్రచారం చేసిన జగన్ కుట్రను ఆయన కుటుంబ సభ్యులే బహిర్గతం చేశారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి సిబిఐకి చెప్పిన వివరాల ప్రకారం హత్యకు సూత్రదారులు తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఉన్నారన్న నిజం వెలుగు చూసిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో చేసిన అరాచకాలు, అవినీతికి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ పోరాటాలకు పదును..

**దేవనకొండ, మే 1, ప్రభాతవార్త** : నూరేళ్ల మేడే స్పూర్తితో భారతదేశంలో కార్మిక వర్గ పోరాటాలకు పదును పెట్టనున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి, ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు ఎం నరసరావులు పేర్కొన్నారు. సోమవారం 137వ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా దేవనకొండ మండలంలో హమాలీ, ఆటో, విద్యుత్, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ప్రదర్శనలు, జెండావిష్కరణ కార్యక్రమాలలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కుంకనూరు క్రాస్ రోడ్డు టర్నింగ్ వద్ద జరిగిన మేడే వేడుకల సందర్భంగా ఏఐటియుసి యూనియన్ పతాకాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కె మద్దిలేటిశెట్టి, హమాలీ యూనియన్ సీనియర్ నాయకులు దస్తగిరిలు ఆవిష్కరించి ప్రసంగించారు. 1886లో చికాగో నగరంలో కార్మిక వర్గ పోరాటాల ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా 8గంటల పనివిధానం అమలులోకి వచ్చిందన్నారు. దేశంలో 1948లో ఏఐటియుసి పోరాటాల వల్ల 8గంటల పనివిధానం అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. మేడే స్పూర్తికి విరుద్దంగా నేటి పాలకులు 12గంటల పనివిధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఇది అంతర్జాతీయ కార్మిక చట్టాలకు విరుద్దమన్నారు. కాంట్రాక్టు, స్కీం కార్మికులకు పెంచిన వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని, నెల జీతాలు ఇవ్వడం లేదని, మధ్య దళారీల ద్వారా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి, సహాయ కార్యదర్శి నెట్టికల్, రాజశేఖర్, ఏఐటియుసి మండల నాయకులు మధు, భాస్కర్, కోదండ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, వెంకటేష్, రమేష్, జనార్ధన్, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు రాజన్న, బడేసాహెబ్, బాబన్న, మురళీ, రామ్‌లక్ష్మణ్, లక్ష్మణస్వామి, రాఘవేంద్ర, సుభాన్, రాఘవేంద్ర, సిపిఐ మండల నాయకులు రామాంజి, కృష్ణ, సుల్తాన్, రవి తదితరులున్నారు.

## గోనెగండ్లలో నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించాలి

**గోనెగండ్ల మే 1 ప్రభాతవార్త** : గోనెగండ్ల గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలోని వాటర్ ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘాల నాయకులు గద్వాల రవికుమార్‌నాయుడు, మహేష్, మునిస్వామిగౌడ్ కోరారు. సోమవారం గ్రామ ప్రజలు, ప్రజా సంఘల అధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలని గ్రామ ప్రజాల నుండి వెయ్యి సంతకాల సేకరణ కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్భంగా గద్వాల రవికుమార్ నాయుడు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు రెండు రూపాయలకే మంచి నీటిని అందించాలని అధికారులను కోరారు. గోనెగండ్లలోని ప్రజలకు వేసవి కష్టాలు తీర్చాలని తెలిపారు. స్పందనలో సమస్యలతో కుడిన వినతి పత్రాని తహశీల్దార్ కార్యాలయంలోని తహశీల్దార్ వేణుగోపాల్‌కు అందజేశారు. తహశీల్దార్ వేణుగోపాల్ స్పందించి నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభిస్తామని హమీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సాధిక్, దుర్గా, సూరి, వెంకటేష్‌రెడ్డి, బజారి, ముని, రాముడు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**సిబెళగల్, మే1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్‌లో సోమవారం 137వ మేడే వేడుకలను హమాలీ కార్మికులు, గౌండా కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయు నాయకులు మోహన్ మాట్లాడుతూ 1886లో కార్మికుల కోసం చికాగోలో 8గంటల పని కోసం కార్మికుల పోరాటమే మేడేగా ప్రసిద్ది చెందిందన్నారు. అదే విధంగా కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేసి జీవనాభివృద్ధిని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు సుందర్‌రాజు, ఇబ్రహీం, పొలకల అక్బర్, రామాంజనేయులు, ఖాజా, చంటెన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను హరిస్తే ప్రతిఘటన తప్పదు

**ఆలూరు, మే 1, ప్రభాతవార్త** : కార్మిక హక్కులను హరిస్తే ప్రతిఘటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలికాక తప్పదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి అన్నారు. సోమవారం 137వ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఆలూరు పట్టణంలోని వివిధ రంగాల కార్మికులు, నాయకులు ఎర్రజెండాలు, డప్పులతో విద్యుత్ సబ్‌స్టేషన్, సివిల్ సప్లై గోడౌన్, గెస్ట్‌హౌస్, గోవర్ధన్ టాకీస్ నందు జెండాలు ఎగురవేసి చెక్‌పోస్టు మీదుగా జ్యోతిబసు కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కెపి నారాయణస్వామి మాట్లాడుతూ కార్మిక రంగాన్ని అణచివేసేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మేసి దేశాన్ని దివాలా తీస్తుందన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులు ప్రశ్నిస్తే కేసులు బనాయిస్తూ అణచి వేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్మిక హక్కులను ఆనాటి కార్మికులు రక్తం చిందించి ఎలా సాధించారో వారి స్పూర్తితో కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. నాయకులు హెచ్ సత్యనారాయణ, ఈశ్వర్‌గౌడ్, ఈరన్న, మైనా, గోవర్ధన్, విఠల్, శేఖున్‌బి, రాధమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ఘంటసాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు

**ఆదోని రూరల్, మే 1, ప్రభాతవార్త** : ఘంటసాల ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచివుంటారని వక్తలు అన్నారు. సోమవారం ఘంటసాల సప్తస్వరాల కళాసమితి ఆధ్వర్యంలో సాన్వికరెడ్డి హాస్టల్ నందు సర్వ సామ్రాట్ శరత్చంద్ర వారు బృందంతో ఆరో వార్షికోత్సవం జరిగింది. ముందుగా అధ్యక్షులు బి నీలకంతప్ప ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ శాంత, మార్కెట్‌యార్డు చైర్మన్ మజార అహ్మద్, దైవదీనరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, డాక్టర్లు గంగాధర్, గంగారాం, రఘుజీ, డాక్టర్ మధు, బాలాజీ, ఆర్‌సిసి అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి. విశ్వహిందూ పరిషత్ బసవన్నగౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశ్రీ ఘంటసాల పాడిన పాటలను ప్రేక్షకులకు ఆలపించారు. ఘంటసాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తింపబడ్డారని ఆయన పాడిన పాటలు అనేక మంది పాడాలని శరత్‌చంద్ర విన్నవించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు టి ఆంజనేయులు ఘంటసాల పాడిన కొన్ని పాటలను ప్రజలకు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎండి బసవరాజు స్వామి, మల్లేశ్వర రావు, ఫిరోజ్‌అహ్మద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'మాజీ ఎమ్మెల్యే బీసీ అహంకారంతో మాట్లాడుతున్నారు'

**కొలిమిగుండ్ల, మే 1, ప్రభాతవార్త** : బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి వైసీపీ ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి జగన్‌పైనా అహంకారంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఉమ్మడి కర్నూల్ జిల్లా జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి విమర్శించారు. సోమవారం జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేవలం ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ జనార్ధనరెడ్డి, దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, తన పరిపాలన దక్షతను చాటుకుంటున్న సిఎం వైస్. జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడమేమిటని ఎర్రబోతుల ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత బీసీకి ఎంతమాత్రం లేదన్నారు. ఆదివారం కొలిమిగుండ్లలో బీసీ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అవమానించేలా బీసీ మాట్లాడిన తీరు రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వున్నాయన్నారు. పేద ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, వైద్యం అందిస్తున్న సిఎం జగన్ మరోసారి రాష్ట్రంలో సంచలన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ విషయం ఇటీవలే ప్రముఖ జాతీయ మీడియా టైమ్స్ నౌ చానల్ ఆంధ్రప్రదేశ్‌లో చేసిన సర్వేలో వెల్లడైనట్లు ఎర్రబోతుల పెర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, నూతన జిల్లాల ఏర్పాటు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, రైతు భరోసా కేంద్రాలు, జగనన్న కాలనీలు, మహిళలకు తోడ్పాటుగా ఆసరా, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు ఇలా అనేక ఘనతలు సాధించిన వ్యక్తి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 14సంవత్సరాల ముఖ్యమంత్రి, 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే తెదేపా హాయాంలో ఇలాంటివి ఎందుకు చేయలేక పోయారని జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే ప్రజలే బుద్ది చెబుతారని పెర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మిడుతూరు, మే01, ప్రభాతవార్త** ; మండలకేంద్రమైన మిడుతూరులోని గ్రామ సచివాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రమణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చెరుకుచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న రమణాను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మద్యం సేవించాడని రమణ బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు బాధితా కుటుంబీకులు తెలిపారు.

## ఏపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ మర్రిగోవిందరాజ్‌కు సతీవియోగం

**డోన్, మే1, ప్రభాతవార్త** : ఏపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ మర్రిగోవిందరాజ్‌కు ఆదివారం రాత్రి సతీవియోగం జరిగింది. కొద్దిరోజులుగా మర్రిగోవిందరాజ్ సతీమణి మర్రిశ్రీదేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో కోలుకోలేక మరణించినట్లు తెలిసింది. తమ స్వస్థలం అయిన డోన్‌కు ఆమె మృతదేహాన్ని తీసుకువచ్చి సందర్శనార్థం ఉంచారు. సోమవారం సాయంకాలం మర్రిశ్రీదేవమ్మ భర్త మర్రిగోవిందరాజ్, ఆమె మామ అయినటువంటి ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధానకార్యదర్శి మర్రిరాఘవయ్య బంధువులు, కుటుంబసభ్యులు, ఆప్తులు, రాజకీయనాయకులు, పారిశ్రామికవేత్తల శోకతప్తహృదయాల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. మర్రిశ్రీదేవమ్మ భర్తమర్రిగోవిందరాజ్‌కు వెన్నంటూ ఉండి సహకారం అందించి మామ మర్రిరాఘవయ్యకు తగ్గ కోడలు అనిపించుకొని అందరి మన్ననలు పొందింది. ఆమె ఇలా హఠాన్మరణం చెందడంతో మర్రిగోవిందరాజ్ తీవ్ర దిగ్ర్భాంతికి లోనయ్యారు. ఆయన ఆమెతో కలిసి రాజకీయంగా ప్రజాప్రతినిధులను, పారిశ్రామికవేత్తలను కలిసేవారు. రాష్ట్ర మాజీ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ దంపతులతో మర్రిగోవిందరాజ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇలా రాష్ట్రంలోని ప్రముఖులందరిని కలిసి ఆమె భర్తకు చేదోడువాదోడుగా ఉండేవారు. ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధానకార్యదర్శి మర్రిరాఘవయ్య కుమారుడు మర్రిగోవిందరాజ్‌కు మర్రి శ్రీదేవమ్మ భార్య కావడంతో రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ అధికారులు, నాయకులు పులువురు వచ్చి వారి కుటుంబానికి సంతాపం తెలియపేశారు. డోన్ పట్టణానికి చెందిన రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర వైకాపా బిసిసెల్ అధ్యక్షులు పోస్టుప్రసాద్, మంత్రి పిఏలు మహేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డిలతో పాటు డోన్ తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణలు డోన్‌లోకి మర్రిగోవిందరాజ్ ఇంటికి చేరుకొని మర్రిశ్రీదేవమ్మ మృతదేహాంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మర్రిగోవిందరాజ్‌కు వారు సంతాపం తెలియజేసి ఓదార్చారు.

## ఆక్యుప్రెషర్ శిబిరం ప్రారంభం

**ఆదోనిలీగల్, మే01, ప్రభాతవార్త** ; ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్, అవోపా మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో సోమవారం ఆక్యుప్రెషర్ ఆరు రోజుల శిబిరాన్ని కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, వ్యాపారవేత్తలు టీజీ పాండురంగయ శ్రెట్టి, రాచోటి సుధా కర్, విట్టా రమేష్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్యుప్రెషర్‌తో నయమవుతుందన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, కీళ్లనొప్పులు, అల్సర్, ఊబకాయం, చెవి, ముక్కు, గొంతు నొప్పులు వంటి ఎన్నో రోగాలు నయం చేసుకోవచ్చన్నారు. రాజస్థాన్ నుంచి వచ్చిన డాక్టర్లతో ఆరు రోజులపాటు రూ.5 వేలు విలువచేసే చికిత్సను అర్హులైన వారికి ఉచితంగా చేస్తారని చెప్పారు. ఇలాంటి ఎన్నో మంచి సర్వీసు క్యాంపులు నిర్వహిస్తామని అవోపా మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు సంగీత, మమత, సభ్యులు ప్రతాప్, హిమబిందు, మిర్యాల శ్రీధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## ముత్తవలి అక్రమాలకు ప్పాలడుతున్నాడని ఫిర్యాదు

**కౌతాళం, మే01, ప్రభాతవార్త** ; మండలకేంద్రమైన కౌతాళంలోని జామియా మసీదులో ఉన్న ముత్తావల్లి మొహ్మద్‌దానీఫ్ అక్రమాలకు పాల్పడుతున్నాడని జామియా కమిటీ సభ్యులు ఆరోపించారు. మసీదు ముత్తావల్లి ముల్లదానీఫ్ గత 8 సంవత్సరాల నుంచి సున్ని జామియా మసీదుకు ముత్తావల్లీగా ఉంటూ పలు అవినీతికి పాల్పడుతూ నేనే రాజు నేనే మంత్రి అంటూ మసీదును ఎటువంటి అభివృద్ధి చేయకుండా మసీదు ఆదాయాన్ని సొంతంగా అనుభవిస్తూ ఇదేమిటని అని అడిగిన వారిపై దుర్భాషలాడుతూ కొట్టడానికి కూడా వెనుకాడడంలేదని ఆరోపించారు. కాబట్టి ముత్తావల్లి ముల్లా ధనీఫ్‌సాబ్‌ని వెంటనే తొలగించి, నూతనంగా ఎన్నుకున్న కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని బోర్డు అధికారులను కోరుతూ తహసీల్దార్ రమేష్‌రెడ్డికి సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ముల్లా ఖాదర్‌బాషా, హుసేన్‌బాషా, జిలాన్, గౌస్, హర్షద్, షరీఫ్ అర్జీ అందజేశారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర శివాలయం ప్రతిష్టాపన

:-దేవాలయానికి రూ.లక్ష విరాళం అందించిన తిక్కారెడ్డి

**సూగూరు(మంత్రాలయం), మే 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి శివాలయ ప్రతిష్టాపన వేడుకలుసోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు, భక్తుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా టిడిపి యువజన నాయకులు దివాకర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి ఆదేశాల మేరకు దేవాలయానికి రూ.లక్ష విరాళం అందించారు. దివాకర్‌రెడ్డిని ఆలయ పూజారులు, అర్చకులు ఘనంగా సన్మానించారు. శ్రీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో గ్రామ ప్రజలు సంతోషంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి చావడి వెంకటేష్, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, సూగూరు భాస్కర్‌రెడ్డి, పాండురంగ, ఈరన్న, గోపాల్, రాగన్న, రామయ్య, ఈరన్నగౌడ్, జెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్

-3590 ఇళ్లు సందర్శనం సంక్షేమ పథకాలు

**నందవరం, మే 1, ప్రభాతవార్త:** మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నందవరంలో జగనన్న సైనికులు వేలాది ఇళ్ళను సందర్శించారని వైయస్ఆర్‌సిపి పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, జగనన్న సచివాలయ కన్వీనర్ చాంద్‌బాషాలు పేర్కొన్నారు. నందవరం గ్రామంలో 3590 ఇళ్లను సందర్శించి నాలుగు సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన, ఎమ్మెల్యే ఎ ర్రకోట చెన్నకేశవరెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో వందలాది మంది గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారని చెప్పారు. ప్రతికుటుంబంలో జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ సేవలు ఇంటికి చేర్చిన ప్రభుత్వానికి అండగా ఉంటామని చెప్పడం జగనన్న పాలనాదక్షతకు నిదర్శనమన్నారు. మండలంలోని 3362 కుటుంబాలు జగనన్నకు అండగా ఉంటాయని 3396 మిస్‌డ్‌కాల్స్‌చేసి మరీ సపోర్టు చేశారని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధిని ఓటు వేయండని ప్రజలను కోరారు. అనంతరం సచివాలయం-1 వద్ద సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 9 మంది సచివాలయ కన్వీనర్లకు మీసాల సంతోష్‌గౌడ్, లింగమూర్తి, వీరేష్, చాందు, వెంకటేష్, జైపాల్, కుమార్, సుప్రియ, బుడ్డ మల్లేష్‌లకు మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ శాలువలతోల సన్మానించారు. కార్యక్రమంలో మొదటి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, నందవరం వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లాగౌడ్, దత్తాత్రేయగౌడ్, మాల పంపయ్య, వార్డు మెంబరు రామాంజనేయులు బంగారి, నాగరాజ్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మైనార్టీలకు కుచ్చటోపీ పెట్టిన వ్యక్తి జగన్

**నంద్యాల టెక్కె, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టీలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి దుల్హన్ పథకానికి అనేక నిబంధనలు పెట్టి ఏవరికి రాకుండా చేశారని ఎన్నికల ముందు మైనార్టీలకు అనేక హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక ఏ ఒక్కటి నేరవేర్చకపోవడం దారుణమని టిడిపి పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. రాష్ట్ర యువనాయకుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో 86వ రోజు కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షులు అహ్మద్ ఆయన వెంట నడిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఉన్నాను, నేను విన్నాను అని పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు సైతం మోసం చేశారన్నారు. ప్రతిసంవత్సరం నూతన క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామి ఇచ్చి నేడు ఆ హామిని గాలికి వదిలేశారని అరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని పూర్తిచేయలేదని అరోపించారు. రాష్ట్ర ప్రజలందరు పోవాలి జగన్, కావాలి చంద్రబాబు అని కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రజల నుంచి వ్యతిరేకతను మూటకట్టుకున్న ఈ వైసీపీ ప్రభుత్వం పోయే రోజులు దగ్గరలో ఉన్నాయని అరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 10తేదిలోపు పెన్షనర్లు ఈకేవైసీ చేయించుకోవాలి : జిల్లా ట్రెజరీ అధికారిణి

**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** జిల్లాలోని 28 వేల పెన్షనర్లు ఈనెల 10వ తేదిలోపల ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారిని ఎం లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అందరు ప్రభుత్వం నుంచి లభించే సేవలు అందుకోవడానికి వివరాలు తెలుసుకోవడానికి ఈకేవైసీ చేయించుకోవడం అత్యవసరం అన్నారు. దీని కొరకు అధార్‌తో అనుసంధానం అయిన ఫోన్‌నంబరు తప్పనిసరి అవసరం, ప్రతిఒక్క పెన్షనరు పెన్షన్ తీసుకొని సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో కానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెర్బ్‌యాప్ నందు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. జిల్లాలోని నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు, శ్రీశైలం, కోవెలకుంట్ల, బనగానపల్లె, ఆళ్లగడ్డ ట్రెజరీ కార్యాలయాల్లో ఈకేవైసీ చేసేందుకు సిబ్బంది ఉన్నారని పెన్షనర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో కార్యాలయ సిబ్బంది సమాచారం ఇచ్చేందుకు ఉన్నారన్నారు. హెర్బ్‌యాప్ సరిగా పనిచేయడం లేదని ప్రభాతవార్త డిటిఓ లక్ష్మీదేవి దృష్టికి తీసుకెళ్లగా ఈవిషయాన్ని రాష్ట్ర ట్రెజరీ అధికారులకు తెలిపామని వాటిని ఈయాప్‌ను అప్‌డేట్ చేసి అందరికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డిని నియమించడం పట్ల హర్షం

**తుగ్గలి, మే 1, ప్రభాతవార్త** : వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుగ్గలి మోహన్‌రెడ్డిని నియమించడం పట్ల తుగ్గలి ఎంపిటిసి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తుగ్గలి మోహన్‌రెడ్డి ప్రస్తుతం సచివాలయ కన్వీనర్‌గా, పత్తికొండ తాలుక యువజన సంఘం నాయకులుగా పనిచేస్తున్న ఆయనకు, పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం వైసిపి పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచే ఆయన మొక్కవోని దీక్షతో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## ఘనంగా మే డే వేడుకలు



**ఆదోనిటౌన్, మే01, ప్రభాతవార్త** ; అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఆదోని పట్టణంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ ప్రదర్శన, సదస్సు నిర్వహించారు. ఉదయం 8 గంటలకే పైకొట్టాల, కల్లుబావి భంభంస్వామి మఠం, కల్లుబావి ముఖద్వారం, భగత్‌సింగ్ యువ జన సంఘం దగ్గర ఏఐఎఫ్‌టీయూ జెండాను కామ్రేడ్ బాషా, కామ్రేడ్ లక్ష్మన్న, కామ్రేడ్ భక్తి హుసేని, నరసన్నలు ఆవిష్కరించారు. అనంతరం ఆదోని ఏరియా ఆస్పత్రి వద్ద నుంచి కార్మిక ప్రదర్శన ప్రారంభమయ్యింది. ఈ ప్రదర్శనకు ఏఏడీపీ కన్వీనర్ ఆదినారాయణ, జనసేన ఐటీకో ఆర్డినేటర్ మహేష్‌యాదవ్, పీఓడబ్ల్యూ స్త్రీ విముక్తి సుజ్ఞానమ్మ, ఏఐఎఫ్‌టీయూ కరీంబాషఫ తదితరులు నాయకత్వం వహించారు. శ్రీనివాసభవన్, రోషనల్ లాడ్జి, భీమా సర్కిల్, 2 టౌన్, మంగళ ఆంజనేయస్వామి దేవాలయం మీదుగా మార్కండేయస్వామి గుడి వరకు ర్యాలీ కొనసాగి దేవాలయ కళ్యాణ మండపంలో సభ కామ్రేడ్స్ గంగన్న, లక్ష్మన్న, హుసేని, వెంకప్పల అధ్యక్షతన కొనసాగింది. ఈ సభలో కామ్రేడ్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆదోనిలో పరిశ్రమలు బతకాలంటే ప్రభుత్వాలు మెరుగైన పాలసీలు ప్రకటించాలని డిమార్‌చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ అమ్మివేస్తున్న తరుణంలో ప్రజలు, కార్మికులు తమ ఉద్యోగ భద్రత కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. హెచ్‌ఆర్ఎఫ్ బాధ్యులు యూ.జి. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పనివేళలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడాన్ని వ్యతిరేకించడం జరిగిందన్నారు. కార్మికుల చట్టాలు ఏవి అయితే ఉన్నాయో వాటిని కాలానికి అనుగుణంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ రాష్ట్ర నాయకులు ప్రతాప్, రవివర్మ, రామ్‌చరణ్, శీను, శాంతరాజు, అనిల్, సుధాకర్, ఏఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 137వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించిన ఏఐటీయుసీ

**బనగానపల్లె, మే1, ప్రభాతవార్త:** కార్మికులు సంఘ టితంగా పోరాడితేనే హక్కులు సాధించుకోగలుగు తారని ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివబాలకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు కుళాయిస్వామి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడులు అన్నారు. సోమవారం 137వ మేడే వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని జీఎం టాకీస్ సర్కిల్, పెట్రోల్‌బంకు కూడలి సెంటర్లల్లో ఏఐటీయుసీ నాయకులతో కలిసి వారు పతాకావిష్కరణ నిర్వహించారు. అనంతరం వారు జీఎం టాకీస్ సర్కిల్ నుంచి పెట్రోల్‌బంకు, మార్కెట్, పొట్టిశ్రీరాములు సెంటర్, ఆస్థానం మీదుగా కార్మికులతో ర్యాలీ నిర్వహించి స్థానిక జూనియర్ కళాశాల నందు బహిరంగసభ నిర్వహించారు. అనంతరం జరిగిన బహింరగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ మేడే ఎందుకు వచ్చింది, మేడే గొప్పదనం గురించి వివరించారు. అనంతరం సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చేసింది ఏమిలేదని కార్మికులకు అన్యాయం చేస్తే కార్మికవర్గ పార్టీగా పోరాటంలో సీపీఐ పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్క కార్మికుడికి కనీస వేతనం ఏర్పాటు చేయాలని బనగానపల్లె నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండడం వల్ల ఇక్కడున్న యువతకు ఎటువంటి ఆధారం దొరకడంలేదని ఇకనైనా ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం లోకల్‌గా ఉన్నవారికి 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలని లేనియెడల మేడేను స్పూర్తిగా తీసుకుని పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలిపారు. అలాగే జీఎం టాకీస్ సర్కిల్ నందు సీనియర్ నాయకులు సంజీవులు, ఫైజలు పతాకావిష్కరణ చేశారు. మహిళా మండల అధ్యక్షురాలు, ఆశావర్కర్ల నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, బనగానపల్లె సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, శివనాగయ్య, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి, ఆటో యూనియన్ నాయకులు నాగ ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వర్లు, ఆయా మండల అధ్యక్షురాలు మేరి, రాధ, ఆశావర్కర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలి : ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్, మే 1, ప్రభాతవార్త** : ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కా రాలపై నిర్లక్ష్యం చూపొద్దన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. గోనెగండ్ల మండలం జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన దస్తగిరికి సంబంధించిన స.నం 601/1 నందు 1.03సెంట్ల భూమి ఉంది కొందరు మా పొలం ఆక్రమణకు గురి చేస్తున్నారు కావున మా యొక్క భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని అర్జీ సమర్పించారు. హొళగుంద నుండి ధణాపురం వరకు రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని హొళగుంద మండల కోగిలతోట గ్రామానికి చెందిన రంగారెడ్డి అర్జీ అందచేశారు. పరిపాలనాధికారి గోవింద్‌సింగ్, డిఎల్‌పిఓ నూర్జహాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, బిసి వెల్ఫేర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

## ఒక్కరోజులోనే కిడ్నాప్ కేసును చేధించిన పోలీసులు

- పోలీసుల అదుపులో నిందితులు

**మంత్రాలయం, మే 1, ప్రభాతవార్త:** రైల్వే పోలీసులు ఒక్క రోజులోనే బాలుడి కిడ్నాప్ కేసును చేధించారు. మండల పరిధిలోని తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో ఆదివారం వేకువజామున భిక్షాటన చేస్తున్న దంపతుల ఏడు నెలల కుమారుడిని ఇద్దరు గుర్తు తెలియని దుండగులు అపహరించిన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టిన రైల్వే పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. బాలుడిని ఎత్తుకెళ్ళిన దుండగులు కర్ణాటక రాష్ట్రం రాయచూరులో ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు దుండగులు బాలుడిని వేరే వ్యక్తులకు రూ.2 లక్షలకు విక్రయించినట్లు తెలిసింది. రైల్వే పోలీసులు దుండగులు రాయచూరులో ఉన్నట్లు తెలుసుకొని నిందితుల వద్దనుండి బాలుడిని సురక్షితంగా రక్షించినట్లు తెలిసింది. ప్రస్తుతం బాలుడు పోలీసుల సమక్షంలో క్షేమంగా ఉన్నట్లు సమాచారం. బాలుడిని కిడ్నాపర్ల బారినుండి రక్షించినందుకు బాలుడి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తున్నట్లు తెలిసింది.

## ఘనంగా మే డే వేడుకలు

**నందవరం, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో సిపిఎం, సిపిఐ, సిఐటియుసి నాయకులు, కార్యకర్తలు కలిసి అయా ప్రాంతాల్లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజలకు కార్యకర్తలకు 137వ మే డేను పురష్కరించుకొని జెండా అవిష్కణలు గాయించారు. అనంతరం జిల్లా సిఐటియు నాయకులు గురుశేఖర్, మండల సిపిఐ నాయకులు సోమశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు మోడీ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అన్న మోడీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలను గుట్టుచప్పుడుగా తుడిచేశారని వారు బిజెపిపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న హామిని గాలికి వదిలేసి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మరో వైపు వ్యవసాయ రంగాన్ని అభివృద్ది చేస్తానన్న అయాప్రభుత్వాలు తమ వెల్లడించిన వాగ్దానాలు గాలికొదిలేశాయని మండ్డిపడ్డారు. ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదింపేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమలో సిపిఐ నాయకులు సంపన్నగౌడ్, గిడ్డయ్య, విజేంద్ర, శాంతన్న, నాగరాజు, విజయ్‌కుమార్, మునిస్వామి, భీమన్న, రామలింగడు, రవి, అంగన్వాడి కార్యకర్తలు అరుణ, పద్మ, కెవిపిఎస్ నాయకులు రాజు, విఏవోలు కోదండరాముడు, తిమోతి, బజారీ, భీమన్న, ఆనంద్, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో గాయపడిన బాధితుడికి ఆర్థికసాయం

**బండిఆత్మకూరు, మే 1, ప్రభాతవార్త:** ఇటీవల అడవిలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన నారాయణపురం గ్రామానికి చెందిన షెక్ నడిపి కరీముల్లాకు అటవీశాఖ అధికారి డిఎఫ్ఓ వినీత్‌కుమార్ రూ.37,314ల చెక్కును అందజేశారు. అనంతరం నారాయణపురం ఎంపిటిసి వెంకటమ్మ చిన్నదేవులాపురం సర్పంచ్ అవులపాటి మధు సోమవారం నారాయణపురం గ్రామంలో వీరితో డిఎఫ్ఓ వినీత్‌కుమార్ పర్యటించారు. అనంతరం డిఎఫ్ఓ మాట్లాడుతూ అడవిలోకి వెల్లకూడదని చెట్లు వన్యప్రాణులు హరించడం ద్వారా అటవీ సంపద తరగిపోతుందని అడవి జంతువులు గ్రామాల్లోకి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అటవీద్వారా ఉపాధి పొందుతున్న కుటుంబాలతో మాట్లాడుతూ అటవీసంపద కాపాడాలని, అటవీ పరిసర ప్రాంతాల్లో వున్న గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పన విషయంలో ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టరు, డ్వామా పిడి, రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నారాయణపురం జాగ్వర్‌బేస్ క్యాంపులో అటవీసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వన్యమృగాల పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి నాసిర్‌ఝా అటవీ అధికారులు వెంకటసుబ్బయ్య, తేజ, ఎఫ్‌బివోలు మదర్‌షా, హైమావతి, ప్రసన్న, వెంకటరమణ, రామకృష్ణ, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాటసాని నిదులు(యఫ్‌డిర్) కలుగొట్ల వీదులు కళ కళ

## సంక్షేమ పథకాలతోనే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తాయి

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



**కోడుమూరు, మే 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన కోడుమూరు పట్టణంలోని ఆయా వీధులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా వీధులలో ఇంటింటికి తిరిగి ప్రజలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే గాక ప్రభుత్వ పథకాలను పొందిన ప్రజలను కలుస్తూ వారితో ప్రభుత్వ పాలనపై మాట మంతి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రతి పక్ష పార్టీలు ఎన్ని కూయూక్తులు పన్నినా వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. అనేక రకాలుగా అన్ని తరగతుల వారికి, విద్యార్థులకు, రైతులకు, చేనేత రంగాలకు, ఆటో కార్మిక రంగాల సంక్షేమం కోసం ప్రతి ఏటా కోట్లాది రూపాయాలను వ్యయం చేస్తుందన్నారు. ఈ పథకాలకు ఎన్ని ఇబ్బందులు వస్తున్నా లెక్క చేయకుండా ఇచ్చిన మాట తప్పకుండా పథకాలను ముందుకు తీసుకుపోతున్నారని గుర్తు చేశారు. అధికార దాహంతో రాష్ట్రంలో ప్రతి పక్షాలు పాదయాత్రలు, ఆందోళనలు, పూరేగింపులు ఎన్ని చేసినా ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి, లాయర్ ప్రభాకర్, డాక్టర్ షాకీర్, అద్దుగుల ప్రతాపరెడ్డి, ఏకాంబరం, వెంకటేశ్వర్లు, అయ్యప్ప, గణేష్, గోవిందు, పాపిరెడ్డి, విజయయాదవ్, వాలేంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వైద్యం ఎక్కడా?



**పత్తికొండ, మే1, ప్రభాతవార్త:** పత్తికొండ పీహెచ్‌సీలో ఇంటింటికి వైద్యం ఎక్కడా అని పత్తికొండ మండలం పత్తికొండ పట్టణంలో గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్నటువంటి ఎంఎల్‌హెచ్‌పీ, 104సేవలు ఎక్కడా అని, మండలంలోని పీహెచ్‌కు 104కు నలుగురు డాక్టర్లు ఉంటారు, ఇద్దరు డాక్టర్లు 104కు, పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న నలుగురు డాక్టర్లు ఒక్కొక్క డాక్టర్ 15రోజులు పనిచేయాలి. విధులకు వీళ్లు 9గంటల నుండి 4గంటల వరకు విధులు నిర్వహించాలి. 104లో పనిచేసే డాక్టర్లు ఫ్యామిలీ డాక్టర్లు ఇంటింటికి వెళ్లి వైద్యం అందించాలి. ప్రతి ఇంటికి తిరిగి వైద్యం అందించకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెంటర్ ఏర్పాటుచేసుకుని ఇంటింటికి వైద్యం అందించకుండా 104 వెహికల్‌ను ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో ఉంచి మండల ప్రజాపరిషత్ హాల్‌లో డాక్టర్ సమయానికి లేకుండా అక్కడ ఒక ఓపీ కూడా లేదని అక్కడున్న సిబ్బందిని డాక్టర్ ఎక్కడికి పోయారని అడిగితే మీటింగ్‌కు వెళ్లారని సమాధానం చెబుతూ ఇంటింటికి వైద్యం అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్లను ఏర్పాటుచేసే ఫ్యామిలీ డాక్టర్లు విధులకు సక్రమంగా హాజరుకాకపోవడంతో ఆ సెంటర్‌లో ఓపీ కూడా లేక ఖాళీ చైర్లు దర్శనమిస్తునా న్నయని ఆశావర్కర్లు, ఫార్మసిస్ట్, ఎంఎల్‌హెచ్‌పీ తప్ప ఆ సెంటర్‌లో ఎవరు కూడా రోగులు లేరన్నారు. ఈ డాక్టర్లు ఇంటింటికి తిరగకుండా ఒక సెంటర్‌ను ఏర్పాటుచేసుకుని ఆ సెంటర్‌లో కూడా ఓపీ లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్లను ఏర్పాటుచేస్తే వారు విధులకు కూడా హాజరుకావడంలేదు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు కూడా విధులకు హాజరుకావడంలేదన్నారు. కొన్ని హెల్త్ సెంటర్లు కూడా గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్ సెంటర్లు కట్టిన వాటిని ఉపయోగించుకోవడంలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి దగ్గరకే వైద్యం అందిస్తామని చెప్పిందని ఇంటి దగ్గర వైద్యం అందడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ హాల్ నందు స్పందనకు అపూర్వ స్పందన



**కర్నూలు మున్సిపల్, మే 1, ప్రభాతవార్త:** కర్నూలు మున్సిపల్ హాల్ నందు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని కర్నూలు నగర పాలక సంస్థ కమీషనరు భార్గవ్ తేజ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని హామి ఇచ్చారు. బుధవార పేటకుచెందిన మణిరాజు తమ వీధి యందు మురుగుకాల్వ నిర్మించినను సరైన నిర్వహణ లేనికారణంగా అది నిరుపయోగంగా మారి మురుగునీరు పొంగి దుర్గంధం, మరియు పందుల బెడద ఎక్కువైందన్నారు. నాగేంద్రనగర్‌కు చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి తమ వీధిలో రోడ్డు నిర్మాణం సరిగా లేదని దీని ద్వారా వర్షపునీరు వెళ్లడానికి సరైన మార్గం లేక గుంతలు ఏర్పడి దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. వీలైంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. గీతానగర్‌కు చెందిన జగదీష్‌కుమార్ తమ వీధి యందు రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేనందున అపరిశుభ్రవాతావరణం ఏర్పడి కుక్కలు, మరియు పందుల బెడద ఎక్కువగా ఉందని దీనికి పరిష్కారం మార్గం చూపాలని ఎస్ఈని కోరారు. తుంగభద్ర కాలనీకి చెందిన రవికాంత్, మరికొందరు నూతనంగా ఏర్పడిన తమ కాలనీకి తాగునీరు. డ్రైనేజి వ్యవస్థ లేదని వీలైనంత త్వరగా ఈసమస్యను పరిష్కరించాలని ఎస్ఈని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనరు వి రామలింగేశ్వర్, ఎస్ఈ వేణుగోపాల్, ఇంచార్జి సిటి ప్లానర్ మోహన్‌కుమార్, ఎంహెచ్ఓ విశేశ్వర్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్వో జునీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఓగా బాధ్యతలు చేపట్టిన వాణి

- ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్ సహకారంతో

అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం ; ఈఓ



**కౌతాళం, మే01, ప్రభాతవార్త ;** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో కార్యనిర్వహణ అధికారి(ఈఓ)గా సహాయ కమిషనర్‌గా సోమవారం వాణి బాధ్యతలు చేపట్టారు. గత రెండున్నర నెలల క్రితం వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం తిరిగి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు అందుబాటులో ఉండి, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని చెప్పారు. అలాగే ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, చైర్మన్ నాగరాజుగౌడ్, పాలకమండలి సభ్యుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

## కలుగొట్లలో 76లక్షలతో సిసిరోడ్లు





**కలుగొట్ల(కోవెలకుంట్ల), మే 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ తప్ప ఒక ఇటుక అయిన పేర్చాలంటు విపక్షాలు పచ్చి అపద్దాలు చెబుతు ప్రజలను మభ్యపెటుతున్నారు. వైసిపి పాలనలో సంక్షేమముతో పాటు అబివృద్ధిని కూడా సమపాల్లో చేస్తు గ్రామీణ ప్రాంతాల్లో అబివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారనేదానికి కలుగొట్లలో చేపట్టిన అబివృద్ధి ఒక చిన్న ఉదాహరణ, ఏకంగా తన శాసన సభ్యుని నిదులు(యఫ్‌డిఆర్) నిదులు గడప గడపకు మన ప్రభుత్వం నిదులతో కాటసాని కలుగొట్ల వీదులను కళ కళాడిస్తున్నారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని గ్రామ పంచాయతీలో బిజినవేముల, రేవనూరు, భీమునిపాడు గుల్లదుర్తి, అతి పెద్ద పంచాయితీలు అందులో బాగంగా కలుగొట్ల గ్రామంలో అదికముగా బడుగుబలహీన వర్గాల జనాబా అదికముగఉంగే గ్రామంలో ఇక్కడ ఎన్నిక నిదులు వెచ్చింగా ఒక కొరత ఉంటునే ఉంటుంది. దీనితో కలుగొట్ల వీదులను ఏలాగైన అబివృద్ధి పదములో నడిపించాలనే సంకల్పము యంయల్ఎ కాటసానా రామిరెడ్డి తన కోటా నిదులు యఫ్‌డిఆర్ నిదులను ఏకంగా రూ 56లక్షలు ఒక్కర కలుగొట్ల గ్రామానికే వెచ్చించడము విశేషము. అలాగే ఇటీవల ప్రభుత్వం ప్రతి సచివాలయానికి గడప గడప కింద రూ 20లక్షల నిదులు మంజూరు చేసింది. అంటే యఫ్‌డిఆర్ నిదులు రూ 56లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వం నిదులు 20లక్షలు మొత్తం76లక్షలతో కలుగొట్లను అబివృద్ధి పుంతలు తొక్కించాలనే లక్ష్యంతో అక్కడ ఉన్న ఎస్సి, బిసి కాలనీల్లో సిసరోడ్డుకు శ్రీకారము చుట్టారు. ముఖ్యంగా ఈ రెండు కాలనీల్లో చిన్న పాటి వర్షము కురిస్తే చాలు వీదులన్నీ బురద మయం అవతున్నాయి. వీటిని చూడలేక యంయల్ఎ కాటసాని కలుగొట్లను కళ కళాడించాలని ఏకంగా 76లక్షల నిదులతో ఈ రెండు కాలనీ రూపురేఖలు మార్చుతున్నారు. అందుకు కాటసాని నిదులతో కలుగొట్ల కళ కళాడుతుందని చెప్పక తప్పదు. అలాగే నిత్యము అసత్యాలు పలికే విపక్షాలకు ఈ చిన్న ఉదాహరణ చాలు అని వైసిపి నాయకులు అంటున్నారు.

## రాష్ట్రంలో అవినీతి అరాచకాలకు పాల్పడుతున్న జగనాసురను సాగనంపాలి



నందికొట్కూరు, మే 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో అవినీతి అరాచకాలకు పాల్పడుతు పాలన చేస్తున్న జగనాసురను సాగనంపాలని అందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని నంద్యాల జిల్లా టి.డి.పి. అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి 4సంవత్సరాలు పూర్తి అయిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను విస్మరించారని, ఆయనను నమ్మి ప్రజలు 151 సీట్లు కట్టబెట్టారని, అధికారం చేపట్టిన జగన్ అభివృద్దిని మరిచి తన సొంత లాభాలకు అధిక ప్రాధాన్యత ఇస్తు ప్రశ్నించిన వారిపై ధౌర్జన్యాలు కేసులు, రక్త చరిత్ర సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, 2019లో అధికారం చేపట్టేందుకు చిన్నాన్నను సైతం ధుర్గాంగా పొట్టన పెట్టుకున్నారని, రాజధాని కోసం చంద్రబాబునాయుడు 30 వేల ఎకరాల భూమిని సేకరిస్తే అందుకు ప్రతిపక్ష నాయకునిగా మద్దతు తెలిపి నేడు రైతులను వేధిస్తూ వారిని రోడ్డుపై నెట్టి రాజధాని లేకుండా చేసిన ఘనత సి.యం. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైకాపా అధికారం చేపట్టగానే వారంలో సి.పి.యస్. రద్దు చేస్తామని హామీ ఇచ్చి నాలుగు ఏళ్ళ అయిన చేతకాదు అంటు ఉద్యోగులను మోసం చేశారన్నారు. తెలుగుదేశం హాయాంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడితో ఇచ్చామని నేడు కల్తి విత్తనాలు, పెరిగిన ఎరువుల ధరలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో గతంలో టిడిపి వెయ్యి, రెండు వేలకు ఇసుకను ఇచ్చామని, నేడు జగన్ ప్రభుత్వం జిల్లాల వారిగా ఇసుక మాఫియాలను ఏర్పాటు చేసి వారి నుండి ట్రాక్టర్ ఇసుకను రూ.10వేలకు అమ్మిస్తున్నారని, అలాగే మద్యం కంపెనీల నుండి కాకుండ తన సొంత కంపెనీల ద్వారా నకిలి మద్యం తయారు చేయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నాడన్నారు, పెట్రోలు, డీజిల్ ధరల పక్క రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో రూ.20లు అధికంగా ఉందని, దీంతో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. ఈ జగనాసురను 2024లో ప్రజలు ఇంటికి పంపాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్‌అహ్మద్, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, పల్లె రఘురామిరెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, రాజు, మహేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : ఎంపీ పోచా



**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలులో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పాలిట పెన్నిధిగా నిలిచారని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూడ వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేయడమే కాకుండా అమ్మఒడి, రైతు భరోసా, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, విదేశీ విద్య, వైయస్ఆర్ ఆసరా, విద్యాదీవెన, విద్యార్థులకు షూష్, బట్టలు, పుస్తకాలు, బ్యాగ్‌లతోపాటు నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల అధునీకరణ, వైద్యశాలల అధునీకరణ, పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో స్థానం పొందిన వ్యక్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈసందరర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్దిపొందిన ఇద్దరు లబ్దిదారులకు రూ.5.25 లక్షలు చెక్కులను పంపిణి చేశారు. దేశంలోనే పేదలకు వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీపథకంతో పాటు గ్రామ క్లీనిక్ పథకాన్ని ప్రారంభించి అందరికి ఆరోగ్యం దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. సమావేశంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 137వ కార్మిక దినోత్సవం



**కర్నూలు న్యూసిటి, మే 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వై నరసింహులు టిఎన్‌టియుసి అధ్వర్యంలో కర్నూలు నగరంలో వివిధ ప్రాంతాల్లో మే డే జెండావిష్కరణల జరిగాయి. నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ 137వ కార్మిక ప్రపంచ దినోత్సవం సందర్భంగా తెలుగునాడు కార్మిక సంఘం అధ్వర్యంలో మే డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నగర పరిధిలోని ప్రాంతీయ ముద్రణాలయం, భారత్ గ్యాస్ యూనియన్, మెడికల్ అండ్ హెల్త్ ఎలక్ట్రిసిటి, ఆర్టీసి డిపోల ఎదరుగా జెండా అవిష్కరణ చేయడం జరిగింది. కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించుకున్న దినంగా మే డేను చిరస్థాయిలో నిలిచిపోయినటువంటి దినం అన్నారు. కార్మికుల ప్రాణత్యాగాలు చేసి వారి యొక్క ప్రాణత్యాగల ఫలితం ఎనిమిది గంటల పనిదినంగా, కనీస వేతనాలు అమలులోకి రావడం, కార్మిక చట్టాలు అమలులోకి రావడం జరిగిందన్నారు. నేడు ఈ ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మనం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుడిసి నరసింహులు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సి ప్రభాకర్, బి దశరధ్, రామానాయుడు, ఎం రామకృష్ణబాబు, భారత్ గ్యాస్ యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, చెన్నకేశవులు, రవి, ప్రకాష్, పెంచలయ్య, నాగరాజు, రత్నంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో సత్వరం న్యాయం...



**కర్నూలు క్రైమ్, మే, 01, ప్రభాతవార్త :-** కర్నూలు నగరంలోని రెండవ పట్టణ పోలీసు సష్టేషన్ లో సత్వర న్యాయ మేళా కూన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయం సేవాధికార సంస్థ కార్యదర్శి ఐసిహెచ్ వెంకట నాగ శ్రీనివాస రావు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కా ంత్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగశ్రీనివాస రావు హాజరై వివిధ కేసులలోని కక్షిదారులతో తెలియజేశారు. సంవత్సరంలో మొత్తం 4 నేషనల్‌లోక్ అదాలత్‌లు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా3 స్పెషల్‌లోక్ లోక్‌అదాలత్ లు పెట్టామన్నారు. మే13 తేదిన జరిగే ఈ నేషనల్ లోక్‌అదాలత్‌లో ఎలాంటి ఖర్చు లేకుండా కక్షిదారులకుసత్వర న్యాసేవాలందించే లక్ష్యంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఎక్సైజ్ కోర్టులో 6 వేల కేసులు పెండింగ్ లో ఉండి పేరుకు పోయి ఉన్నాయన్నారు. ఒక్కో మేజిస్ట్రేట్ కోర్టు లో 3 వేలు, 3వేల 5 వందలు 4 వేల 5 వందల దాకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు . ఈ కేసులన్నీ ట్రయల్ కు కు రావాలంటే ఎన్ని సంవత్సారాలు పడుతుందో ఆటోచించాలన్నారు. చిన్న చిన్న కేసులు పేరుకు పోయి పరిష్కారం కాకుండా కోర్టుకు భారంగా ఉన్నాయన్నారు. కేసులలో రాజీ అయితే కోర్టుకు పని భారం తగ్గుతుందన్నారు. రాజీ మార్గమే రాజమార్గం భావించాలన్నారు. కోర్టులో ఎక్కువ కేసులు పెండింగ్ ఉండడడంతో చిన్న చిన్న కేసు లకు కుడా 20 వాయాదాలకు తిరగాల్సి వస్తుందన్నారు. కూలీ పనులకు వెళ్ళే వారు కూడా కోర్టు వాయిదాలకు లిరిగి తిరిగి డబ్బులు సమాయాన్ని వృదా చేసుకుంటున్నారన్నారు. విలువైన సమయంతో పాటు డబ్బులు కూడా కోల్పోతున్నారన్నారు. ఎంత పెద్ద సమస్య కూడా కూర్చుని మాట్లాడుతకుంటే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రాజీ అయితే కక్షలు కార్పణ్యాలు పెరగకుండా ఉంటాయన్నారు. కక్షిదారులను కూర్చోబెట్టి కష్ట నష్టాల గురించి మరియు రాజీ అయితే ఎలా ఉంటుందని తెలియజేయడం కోరకు సత్వర మేళ న్యాయ కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా బాగుందన్నారు. వివిధ కేసులలో కక్షిదారులైన వారిని ఈ విధంగా పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి సత్వర న్యాయ మేళా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా ను మొదటి స్ధానంలో ఉంచే విధంగా కృషి చేస్తామన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది బాగా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్‌లో కర్నూలు జిల్లా టాప్ 5లో ఉందన్నారు. డిఎస్పీలు సిఐలు ఎస్సైలతో స్పెషల్ టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కౌన్సిలింగ్ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా పోలీసులు కూడా ఫిర్యాదుదాలకు నోటిసులుసర్వ్ చేసి వారిని కూడా కౌన్సిలింగ్ సెంటర్ లకు పిలిపించి కేసుల రాజీలో వంద శాతం న్యాయం జరిగేవిధంగా చేస్తామన్నారు. సత్వర్ న్యాయ మేళా కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ సిఐలు ఎస్సైలు ఉన్నారు.

## స్పందన అర్జీదారులకు ఉచిత భోజన ఏర్పాట్లు : జిల్లా కలెక్టరు



**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** జిల్లా నలుమూలల నుంచి సుదూర ప్రాంతాల అర్జీదారులు అర్జీలు అందజేయడానికి జిలా ్ల కలెక్టరు కార్యాలయానికి వచ్చిన వారికి ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజన శిబిరాని ్న జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్ ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటి జిల్లా చైర్మన్ పర్ల దస్తగిరి, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ ఆర్ మారుతికుమార్, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్‌బాష, సీనియర్‌నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, డిఎఫ్ఓ రాజునాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచివచ్చే అర్జీదారులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాల మంచి సాంప్రదాయం అన్నారు. 150 మంది అర్జీదారులకు ఆహారం పంపిణి చేశారు. రెడ్ క్రాస్‌సంస్థకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ప్రతివారం ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈవారం సంజామల మండల సర్వేయర్ శివనాగరాజు, కాంటనెంటల్ అసుపత్రి పిఆర్వో రాజు, మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలిమా తదితరులు ఇచ్చిన నిధులతో పంపిణి చేశామన్నారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలకు వేసవి నుంచి ఉపశమనం కలగడానికి మజ్జిగ పంపిణి చేస్తామని వడగాల్పులపై ప్రజలక అవగాహన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.

## మైనింగ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 1, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు నేటి నుంచి మైనింగ్‌కు సంబంధించిన అంశాలను ఈకార్యాలయంలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల కేంద్రమైన పట్టణంలో క్రాంతినగర్‌లో భూగర్భగనుల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లాలో అధికంగా బనగానపల్లె, బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాల గనుల లీజుదారులందరు జిల్లా మైనింగ్ కార్యాలయం నుంచి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. మైనింగ్ కార్యాలయం గనుల లీజుదారులకు అందుబాటులో ఉండడం విశేషం. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో నందా ్యల జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. నంద్యాల జిల్లాలో 29 మండలాల్లో గనులశాఖకు సంబంధించిన అంశాలను ఈకార్యాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో కర్నూలు భూగర్భ గనుల శాఖ డిడి రాజశేఖర్, నంద్యాల జిల్లా మైనింగ్ అధికారి రామచంద్ర, విజిలెన్స్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లరేషన్‌కార్డు దారులకు ఉచితంగా కిలో జొన్నలు

- జిల్లాలో 5.33 లక్షల కార్డుదారులకు లబ్ది



**నంద్యాల, మే 1, ప్రభాతవార్త:** 2023వ సంవత ్సరాన్ని ప్రభుత్వం అంతర్జా తీయ చిరుధాన్యాల సంవత ్సరంగా ప్రకటించిన నేపధ్యంలో జిల్లాలోని తెల్లరేషన్‌కార్డుదారులందరికి కేజి జొన్నలు ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం నర్యాల పట్టణంలోని 29వ వార్డు సాధిక్‌నగర్‌లో బియ్యంకార్డు దారులకు ఉచి తంగా జొన్నలు పంపిణి కార్యక్రమం చేపట్టారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి జేసి టి నిశాంతి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లాలు పాల్గొన్నారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ ఎండియు వాహనాల ద్వారా జిల్లాలోని 5.33 లక్షల తెల్లరేషన్‌కార్డుదారుల ందరికి కిలో జొన్నలు ఉచితంగా పంపిణి చేశారు. కేజి బియ్యం బదులు కేజి జొన్నలు ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల సంస్థ నుంచి జిల్లాలో 2022-23 సంవత్సరంలో 2859.150 మెట్రిక్ టన్నుల జొన్నలను నంద్యాల జిల్లాలోని రైతుల నుంచి నేరుగా సేకరించామన్నారు. ఇందుకు రూ.8.55 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. బలవర్ధకమైన ఆహారపదార్థాలను జొన్నలు ప్రతిఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అధికారులు పాల్గొన్నారు.

## ఆటోను తప్పించబోయి చెరువులోకి లారీ బోల్తా

**తుగ్గలి, మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన, చెరువు కట్టపై పత్తికొండ నుండి గుత్తి వైపు వెళుతున్న లారీ ఆటోను తప్పించబోయి చెరువులోకి బోల్తా పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాతన గ్రామానికి చెందిన ఒక కుటుంబం తమ ఆటోలో ఉదయాన్నే పొలం పనులకు వెళ్తుండగా చెరువు కట్టపై ఎదురుగా ఆటోను లారీ ఢీకొట్టబోతుందని లారీ డ్రైవర్ గ్రహించి లారీడ్రైవర్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి లారీని చెరువు వైపునకు మలిచాడు. దీంతో లారీ అదుపుతప్పి ఆ ఆటోను ఢీకొట్టి చెరువులోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఆటోలో ప్రయాణిస్తున్న ఆటోడ్రైవర్‌కు కాలు విరిగినట్లు సమాచారం. మరింత మందికి గాయాలయ్యాయని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.